

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 23, మే 2024 | 16 పేజీలు


## మోసపూరిత వాగ్ధానాలకు మోసపోకండి



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

*నర్సంపేట, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్ధానాలకు మరోసారి మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ అన్నారు. బుదవారం వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నర్సంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో లేని వినూత్న కార్యక్రమాలు చేసి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓడిపోవడం దురదృష్ట మన్నారు. కిందటి ఎన్నికల్లో ప్రతి నియోజక వర్గంలో మీటింగులు పెట్టి ప్రజలు మోసపోవద్దని



- స్త్రీనిధి శాఖలో అధికారి పెత్తనం
- 13 ఏళ్లుగా ఇక్కడే తిష్ట
- నేను చెప్పినట్టే వినాలని ఆదేశం
- నా మాటే శాసనం
- మాట వినకుంటే పనిష్మెంట్
- భయభ్రాంతులకు గురిచేస్తున్న ఉన్నతాధికారి
- సతమతమవుతున్న కిందిస్థాయి ఉద్యోగులు

# అంతా నా ఇష్టం..!

2 లో..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*


స్త్రీనిధి పరపతి సమాఖ్యలో పనిచేసే ఉన్నతాధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కిందిస్థాయి సిబ్బంది, ప్రజలు లబోదిబోమంటున్నారు. 13ఏళ్లుగా ఇక్కడే తిష్ట వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనతో పాటు మేనేజింగ్ డైరెక్టర్లు, ఏజీఎం స్థాయి రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి ఈ సంస్థలో పాతుకపోయారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వీరు రిటైర్డ్ అయినా కూడా మళ్లీ వారినే నియమించడంతో సీనియర్ ఉద్యో గులకు ప్రమోషన్లు రావడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరు ఉద్యో గులను వేధింపులు గురిచేయడంతో 400 మంది రాజీనామా చేసి వెళ్లి పోయారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయాలు గత ప్రభు త్వానికి, ప్రస్తుత సర్కారుకు, మంత్రులకు, ముఖ్య మంత్రి ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా సదరు అధికారిపై తక్షణమే చర్యలు తీసుకుని, అతడిని విధులను తప్పించా లని ఉద్యోగులు, బాధితులు వేడు కుంటున్నారు.

**ఉద్యోగులే టార్గెట్..**

నేను బాస్‌ను, ప్రతి ఒక్కరూ నేను చెప్పినట్లు వినాలే..వినకపోతే పని ష్మెంట్ విధిస్తాను. నన్ను ఎవరు ఏమీ చేయలేరు..నేను

## ఓరుగల్లులో యధేచ్ఛగా సహజ వనరుల విధ్వంసం

- అందులో వాళ్లే...
- ఇందులో వాళ్లే..
- ఊసరవెళ్లలా పార్టీ రంగులు మార్చారు
- అధికార పార్టీ పంచన చేరారు




2 లో..

**రేగడి మట్టి మొరం దొంగలా... మజాక...!**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

చారిత్రాత్మకమైన కాకతీయ రాజుల ఏలిన పోరుగల్లు అయిన ఒరుగల్లులో సహజ వనరుల దోపిడి యథేచ్ఛగా కొనసాగుతంది. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీలోకి మట్టి మొరం మాఫియా భూకబ్జా దరులు ఊసరవెల్లుల్లా పార్టీ రంగులు మారుస్తూ తమ దందాను కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గులాభి పార్టీలో ఉన్న లీడర్లు భూకబ్జాలకు మట్టి ఇసుక మాఫియాకు బలితెగించి సహజవనరులను విద్వంసం చేసిన సంఘటనలు కోకొల్లలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల మంత్రుల అండదండలతో సహజ వనరుల దోపిడికి ఒడిగట్టిన ఆ గులాభి పార్టీ గనులే గత డిసెంబర్‌లో అనూహ్యంగా హస్తం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడంతో అందులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చెంతన చేరి కాకతీయులు నిర్మించిన గొలుసుకట్లు చెరువులను మాయం చేస్తున్నారు. ఒరుగల్లు ఉమ్మడి జిల్లాల్లోని పల్లెల్లో ఉన్న



## సింగరేణి సంస్థకు లాభాలేంత, కార్మికుల వాటా ఎంత..?

- ఆర్థిక సంవత్సరం ముగిసిన రెండు మాసాలు
- లాభాల విషయంలో స్పష్టత ఇవ్వని సింగరేణి

2 లో..

*భూపాలపల్లి, ప్రభాతవార్త:*

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపనీలో ప్రతి ఏటా ఆర్జించిన లాభాలను ప్రకటించటంలో జాప్యం చేస్తున్నది. ఓ వైపు వచ్చిన లాభాల విషయంపై స్పష్టత రాకపోగా అందులో నుండి కార్మికులకు వాటా విషయం ప్రకటించాల్సి ఉంది. కార్మికుల శ్రమ శక్తితో సింగరేణి సంస్థ లాభాల బాటలో పయ నిస్తున్న క్రమంలో ప్రతి ఏటా వాటాను చెల్లించటంలో యాజమాన్యం మాత్రం జాప్యం చేయటం పట్ల కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ప్రతి ఏటా అనాదిగా వస్తున్న వాటాను చెల్లించే విషయంలో పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నా, నేడు బంగారు కలలు కన్న

## ఇసుక మాఫియాపై కన్నెర చేసిన కలెక్టర్

2 లో..

- అధికారుల ఉరుకులు పరుగులు
- చుంచుపల్లి ఇసుక క్వారీలో అక్రమాలపై విచారణ
- వార్త కథనంతో ఎట్టకేలకు కదిలిన అధికారులు
- మాఫియా గుండెల్లో దడ పుట్టించిన వరుస కథనాలు



*ములుగు క్రైం, ప్రభాతవార్త:*

ఇసుక అక్రమ రవాణాపై ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ కన్నెరచేశారు. కలెక్టర్ ఆదేశాలతో రెవిన్యూ



# అంతా నా ఇష్టం

**మొదటి పేజి తరువాయి :**

. నన్ను ఎవరు ఏమీ చేయలేరు..నేను తలచుకుంటే ఏమైనా చేయగలుగుతాను అని కిందిస్థాయి సిబ్బందిని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ హక్కుల గురించి ప్రశ్నించిన ఎసీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేసి వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణతో వారి ఫోన్లను ట్రాకింగ్ చేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వీరిపై తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి, నిరాధారణ ఆరోపణలతో పత్రికల్లో తప్పుడు వార్త రాయించడంతో ఆయన వేధింపులు భరించలేక ఆరుగురు ఉద్యోగులు జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు.

**విజిలెన్స్ విచారణ జరిపించాలి..**

స్త్రీనిధి పరపతి సమాఖ్యలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని గిరిజన. ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్త్రీనిధి లావాదేవిలను, సీఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఐబీ ఫండ్, నైబర్ హుడ్ సెంటర్లు, వీఎల్ఈ కమిషన్, పాలకుర్తి టైలరింగ్, శిక్షణ కార్యక్రమాలు, జనరల్ బాడీ సమావేశం ఖర్చులు, కంప్యూటర్, ల్యాప్టాప్, ప్రింటర్, ట్యాబ్‌లు కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారణ జరుపాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.

**మంత్రి సీతక్కకు ఫిర్యాదు..**

తెలంగాణ స్త్రీనిధి పరిపతి సహకార సమాఖ్యలో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సీఎస్ఆర్ నిధులు మళ్లించారని ఎస్సీ,ఎస్టీ, బీసీ ఉద్యోగులు మంత్రి సీతక్క ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సమీక్ష సమావేశం నిర్వహించి స్త్రీనిధి శాఖలో జరిగిన అవినీతి, ఉన్నతాధికారి వేధింపులపై విచారణ జరుపాలని మంత్రి ఆదేశాలు జారీచేశారని తెలుస్తోంది. ఇప్పటికైనా సదరు అధికారిపై తక్షణమే చర్యలు తీసుకుని ఉద్యోగులు, బాధితులు వేడుకుంటున్నారు.

# మోసపూరిత వాగ్ధానాలకు మోసపోకండి: కేటిఆర్

**మొదటి పేజి తరువాయి :**

చెప్పాము. కానీ కాంగ్రెస్ చెప్పిన మోసపూరితమైన హామీలను నమ్మి కాంనరగెస్ పార్టీకి ఓటు వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో భాగంగా డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాని రైతులకు హామి ఇచ్చాడు. ఇప్పటికే ఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి అయిన మొదటి రోజే రుణమాఫీ మీద సంతకం పెడతానని మోసం చేసిన రేవంత్‌రెడ్డిని ఏం చేయాలో ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పదివేల రైతు బందు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15వేల రూపాయలుఎ భరోసా ఇసానతనని ప్రకటించారు. నేటికి ఆరు నెలలైనా ఇంత వరకు ఏ గ్యారంటీని అమలు చేయిన నిస్సాహయక ప్రభుత్వమన్నారు. బిఆఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు నాట్లు వేసే ముందు రైతుబందు పడేది కానీ కాంగ్రెస్ హయాంలో ఓట్లు వేసే ముందు మాత్రమే రైతుబందు డుతుందన్నారు. ఇదేనా కాంనరగెస్ తెచ్చిన మార్పు, రైతులను, ఉద్యోగులను గ్రాడ్యుయేట్లను సమస్త ప్రజానీకాన్ని హామీలతో మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. రైవంత్‌రెడ్డి ఎలక్షన్ల హామీలలో భాగంగా వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని గెలిచాక ఇప్పుడు సన్నబియ్యం పండించిన రైతులకు మాత్రమే క్వింటాకు రూ.500 బోన్ ఇస్తామని చెప్తున్నారన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో 2లక్షల గవర్నమెంట్ ఉద్యోగులు ఇచినచంది. కానీ ఇచ్చిన ఉద్యోగాలను ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యామన్నారు. పదేళ్ల కాలంలో అధికంగా గవర్నమెంట్ ఉద్యోగాలను తీసుకువచ్చిందన్నారు. భారత దేశంలో కేవలం తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంలో మేము ఫెయిల్



అయ్యామన్నారు. భారతదేశంలో కేంనరద ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారు. తెలంగాణ గవర్నమెంట్ ఉద్యోగులన్నారు. 73 శాతం జీతాలు పెంచి మొదటి తారీకు జీతాలు వేయలేదని ఉద్యోగులు మాకు ఓటు వేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తుందన్నారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇంటర్వ్యూ పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొని తిరుగుతుందన్నారు. గ్రాడ్యూయేట్ ఓటర్ మహాశయులారా ఆలోచించి మీ అముల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి వేసి అధిక మెజార్టీతో గెలిపించా లన్నారు. శాసనమండలిలో ఉద్యోగుల సమస్యలను, ప్రభుత్వాన్ని ప్రశ్నించా లంటే దమ్మున్న రాకేష్‌రెడ్డి లాంటి నాయకుడు ఉండాలన్నారు. గ్రాడ్యూయేట్ ఓటుతో ప్రశ్నించే గలమున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిలాంటి ఉన్నత విద్యావంతుని శాసనమండలికి పంపాలంటే మీ అమూల్యమైన గ్రాడ్యుయేట ఓటను రాకేష్‌రెడినడకి వేసి గెలిపించాలని ఈ సభముఖంగా తెలియ జేసుకుంటున్నామన్నారు.

# ఓరుగల్లులో యధేచ్ఛగా సహజవనరుల విధ్వంసం

**మొదటి పేజి తరువాయి :**

చెరువుల్లోని కుంటల్లోని నల్ల రేగడి మట్టిని పట్టణాలకు తరళిస్తూ కోట్లు గడిస్తున్నారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో అధికారాలు చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ మంత్రులు, ఎమ్మెల్యేలు సహజ వనరుల విద్వంసం జరుగ నివ్వమని, భూకబ్జాదారుల బరతం పడుతామని బహిరంగంగా ప్రకటించి నప్పటికి గత పది సంవత్సరాలలో నయాదందాకు పాల్పడుతున్న మట్టి, మొరం మాఫియా దొంగలు ఓ ఆరు నెలలు నిశబ్ధం వహించారు. కాగా తమకున్న పరిచయాలతో అధికార పార్టీ ఎమ్మెల్యేలను మచ్చిక చేసుకొని ప్రభుత్వ అనుమతులను పొంది ప్రభుత్వానికి రాయితీలు కడుతున్నామనే ప్రచారం చేసుకొని ఊర చెరువులలో మట్టి తవ్వకాలు చేస్తూ ప్రైవేటు వ్యక్తుల భూముల్లో సైతం అసైన్డ్ చెరువు శిఖం భూముల్లో సైతం మట్టి మాఫియా గ్యాంగ్ పల్లెలను వదలడం లేదు. ప్రభుత్వానికి ఓరుగల్లు జిల్లాలోని పర్వతగిరి, వర్ధన్నపేట, నెక్కొండ, ఐనవోలు, హసన్‌పర్తి, గూడూరు, ధర్మసాగర్ తదితర మండలాల్లోని గ్రామాల్లో ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల చుట్టు చేరి ప్రభుత్వ అనుమతి కోసం క్యూబిక్ మీటర్ చొప్పున రాయితీ కడుతామని నమ్మబలికి పర్మిషన్లు పొంది ప్రభుత్వానికి కట్టే పన్నుమాత్రం చిటకెడు మట్టి తవ్వకాలు మాత్రం బారెడు అన్న చందంగా మట్టిమాఫియా బరితెగించి సహజ వనరులను కొల్లగొడుతూ కోట్లు గడిస్తున్నారు.

**-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవిన్యూ, పోలీస్ అధికారులు....**

ఇటీవలనే ఓరుగల్లు జిల్లాలోని నెక్కొండ, పర్వతగిరి మండలాల్లో చంద్రుగొండ, గొట్లకొండతండా ఊరచెరువులలో అనుమతుల కోసం ఒక క్యూబిక్ మీటర్‌కు రూ140 చొప్పున పదివేల క్యూబిక్ మీటర్లకు 14లక్షల రూపాయలు చెల్లించి గత ప్రభుత్వంలో ఉన్న గులాబిలీడర్లు పార్టీ రంగులు మార్చి లెక్కప్రకారం మట్టి తవ్వకాలు జరుపకుండా రాత్రిబవళ్లు వందల కొద్ది లారీ టిప్పర్లతో రేగడి మట్టిని మొరం మట్టిని తోలుతూ డంప్ చేస్తున్నారు. ఇటుకబట్టిల యాజమాన్యాలకు అమ్ముతూ మొరంను పట్టణాల్లో అమ్ముతూ మట్టిమాఫియా ప్రతి రోజు లక్షల రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అక్రమ మట్టిమాఫియా దందాను అటు పోలీసులు కానీ, ఇటు రెవిన్యూ అధికారులు కాని చూసి చూడనట్లు వ్యవహరిస్తూ మట్టి మాఫియా గ్యాంగ్ నుండి భారీ మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నెక్కొండ మండలం నుండి వయా తీగరాజుపల్లి మీదుగా అట్టి మట్టిని ఆశాలపల్లి క్రాస్‌రోడ్డు వద్ద పెద్ద మొత్తంలో మట్టిని డంప్ చేస్తున్నారు. వరంగల్ శివారులోని నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి, మామునూరు పరిసర ప్రాంతాల్లో ఇటుకబట్టీల యజమాన్యాలకు అక్రమ మట్టిని అమ్ముతున్నప్పటికి సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల ఓరుగల్లు ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి పరిమితంగా అనుమతులు పొంది అపరిమితంగా తవ్వకాలు జరుపుతూ రాశులు రాశులుగా మట్టిని నిల్వలు చేస్తూ సహజ వనరుల విద్వంసానికి పాల్పడుతున్న మట్టి మాఫియా వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని కాకతీయుల కాలం నాటి గొలుసు కట్టు చెరువులను శ్రీరాంసాగర్ కెనాల్ మొర మట్టిని కాపాడాలని ఓరుగల్లు ప్రజలు ఉన్నతాధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఘనంగా నాగేల్లి పట్నం అగ్నిగుండాలు

చొప్పదండి ప్రభాతవార్త:

కరుమ యాదవుల ఆరాద్య దైవం బీరప్ప దేవునికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించుకునే బీరప్ప మహాంకాళి ఉత్సవాల్లో భాగంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని బీరప్ప ఆలయంలో అత్యంత వైభవంగా నాగెల్లి పట్నం ఘనంగా నిర్వహించారు. బీరప్ప, మహంకాళి, కామారతి వేషదారణలతో కుల పెద్దలు అలరించారు. చలువ పందిళ్లు వేయగా వివిధ వేషాదారణలతోఒగ్గు కళాబృందం బీరప్ప కథను చెప్పడంతో మహిళలు పెద్ద ఎత్తున కథను విని అలరించారు. ఈ కార్యక్రమరంలో నిర్వాహక కమిటి సభ్యులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

### ఇసుక మాఫియాపై

# కన్నెర చేసిన కలెక్టర్

**మొదటి పేజి తరువాయి :**

మైనింగ్ శాఖల అధికారులు పరుగులు తీశారు. చుంచుపల్లి క్వారీలో జరుగుతున్న అక్రమ రవాణాపై రెవిన్యూ మైనింగ్ శాఖల అధికారులు పంచనామా నిర్వహించారు. రాత్రి తెల్లవార్లు ఇసుక రవాణా చేసి పగలు రోడ్డు పక్కన ఉంచుతున్న వాహనాలపై అధికారులు ఆరా తీశారు.. అధికారుల విచారణలో వార్త కథనాలు అక్షర సత్యం అని తేలింది. పలు వాహనాలు సీజ్ చేశారు. "బరి తెగింపు" అనే శీర్షికతో ప్రభాతవార్త బ్యానర్ వార్తగా మంగళవారం ప్రచురించిన విషయం తెలిసిందే. అంతకు ముందు కూడా వార్త వరస కథనాలను ప్రచురించింది. వార్త కథనాలకు స్పందించిన కలెక్టర్ మొద్దు నిద్రలో జోగుతున్న సంబంధిత శాఖల అధికారులను తట్టి లేపారు. వార్త కథనాల్లోని ఆరోప ణలపై విచారణకు ఆదేశించారు. విచారణ జరిపిన అధికారులు పేర్కొన్న అక్రమాలు నిజమేనని తేలడంతో సదరు మాఫియా పై పంచనామా నిర్వహించి నివేదికను కలెక్టర్‌కు పంపించారు.

**- చుంచుపల్లి ఇసుక క్వారీలో తనిఖీలు,**
**రెవిన్యూ అధికారులు విచారణ చేపట్టారు -**

"బరి తెగింపు" అనే కథనానికి అధికారులు చుంచుపల్లి ఇసుక క్వారీ దగ్గరకు పరుగులు పెట్టారు. దూరం నుంచి చూస్తే అవి కొండల్లా కనిపిస్తాయి. దగ్గరికెళ్లి చూస్తేగాని తెలియదు అవి నదీ గర్భాన్ని కొల్లగొట్టి తవ్వితీసి కుప్పలా పోసిన ఇసుకరాసులని... నిబంధనలకు నీళ్లోదిలి అక్రమార్కులు ఇసుక తవ్వకాలు జరపటంతోపాటు... భారీగా నిల్వ చేశారన్న విషయం జిల్లా వ్యాప్తంగా పలు శాఖలను ఉరుకులు, పరుగులు పెట్టించింది. వర్షాకాలంలో ఇసుకకు వచ్చే డిమాండ్‌ను సొమ్ము చేసు కోవాలన్న లక్ష్యంతో భారీగా తవ్వకాలు చేపట్టిన రైసింగ్ కాంట్రాక్టర్‌కు కొమ్ముకాసిన టిఎస్ఎండిసి, మైనింగ్, జియాలజిస్ట్ శాఖల సిబ్బంది సైతంకి ఈ కథనం చెమటలు పట్టించింది.

**- బరితెగింపు కథనంపై పరుగులు పెట్టిన కాంట్రాక్టర్...?**

ఏటూరునాగారం, మణుగూరు ప్రధాన రహదారిపై ఉన్న చుంచుపల్లిలో ఉన్న గోవర్ధనగిరిని తలపిస్తున్న ఇసుక రాసులపై అధికార యంత్రాంగం వార్త కథనానికి స్పందించి ఆగమేఘాల మీద విచారణ చేపట్టింది.
ప్రభుత్వం ఏదైనా నేనే చూసుకుంటా...
ఏ పార్టీ నేతనైన నేనే డీల్ చేస్తా...
ఎవడైతే నాకేంటి...
నేను చెప్పిందే ఫైనల్...
నేను చేసింది ఫైనల్...

అధికారంలోఏ ప్రభుత్వం ఉన్నా నా రూటే సప "రేటు"... అని బింకాలు పోయి గోదావరిలో బరితెగించిన ఈ గోవర్ధనుడికి ముచ్చెటమలు పట్టాయి. ఇసుక అక్రమాలపై రాసిన ఈ కథనం ఉదయాన్నే ఈ రైజింగ్ కాంట్రాక్టర్ చెవిన పడ్డ వెంటనే చుంచుపల్లి గోదావరిలో అక్రమ ఇసుక తవ్వకాలకు ఉపయోగించే భారీ ప్లోక్లైన్ యంత్రాలను గోదావరి ఒడ్డుకు తరలించాడు. పాలాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే నిలిపిన లారీలను ఒక్కొక్కటిగా పాలాయిగూడెం పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలోకి తరలించారు.

**-విచారణ చేపట్టిన అధికారి యంత్రాంగం...!**

వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ చుంచుపల్లి ఇసుక క్వారీ విషయంపై మంగపేట తహాశీల్దార్‌ను ఆరా తీసినట్లు తెలుస్తోంది. రెవిన్యూశాఖకు చెందిన ఆర్ఐను చుంచుపల్లి క్వారీని సందర్శించమని ఆదేశించినట్లు రెవిన్యూ సిబ్బంది పేర్కొన్నారు. చుంచుపల్లి క్వారీని రెవిన్యూ సిబ్బందితో ఆర్ఐ సందర్శించి వార్త కథనంతో నిజాలు ఉన్నాయని పంచనమా పత్రం రాసి తహాశీల్దార్‌కు అందజేసినట్లు రెవిన్యూ అధికారులు వార్త పత్రికకు తెలిపారు.

## ఘనంగా నరసింహస్వామీ జయంతి వేడుకలు..

**-108 కలషాలతో ప్రత్యేక పూజలు.**

**-200 మందికి అన్నదానం చేశారు.**

తిమ్మాపూర్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ ఎల్ యం.డి కాలనీలో గల శ్రీశ్రీశ్రీతాపాల లక్ష్మీనరసింహ ఆలయంలో లక్ష్మీనరసింహ స్వామీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి ఆద్వర్యంలోఉదయం 9 గంటలకు పూజ కార్యక్రమాలు మొదలై 108 కలషాలతో ప్రత్యేక పూజలు,అభిషేకం,కల్యాణం,హోమం మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించారు.ఈ వేడుకలను తిలకించుటకు మండలంలోని వివిద గ్రామాల నుండి సుమారు రెండు వందల మంది భక్తులు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామీ,చైర్మన్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి యెల్లారెడ్డి,కోశాదికారి పెండ్యాల కొండల్ రెడ్డి,కేతిరెడ్డి అంజిరెడ్డి,నేదునూరి గంగరాజం,ఎర్రం సాగర్ తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ బెల్లం రవాణాదారుల అరెస్ట్

### 75క్వింటాళ్ల నల్లబెల్లం, 7.5క్వింటాళ్ల పటిక స్వాదీనం
### ముగ్గురు నిందితుల అరెస్ట్


కురవి,మే22,ప్రభాతవార్త



అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21న ఉదయం 6.30గంటల సమయంలో న మ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, కురవి పోలీస్ సిబ్బందితో కలసి తనిఖీలు నిర్వహిస్తుండగా మరిపెడ వైపు నుండి కురవి వైపుకు వస్తున్న లారీనెంబర్ ఎ పి3 6 ఎక్స్4536 నెంబర్ గల వాహనం అతివేగంగా అనుమానాస్పందంగా నడుపుకుంటు వస్తున్న క్రమంలో లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 150బస్తాలు 75క్వింటాళ్ల నల్లబెల్లం, 15బస్తాల 7.5క్వింటాళ్ల పటిక ఉండడంతో వాటిని స్వాదీనం చేసుకొని లారీలో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. స్వాదీనం చేసుకున్న మొత్తం విలువ సుమారు 6,75,000/, ఉంటుందని చిత్తూరు నుండి కురవికి తరలిస్తుండగా పట్టుకోవడం జరి గిందన్నారు. అరెస్ట్ అయిన వారిలో కురవి మండలం రేకులతండాకు చెందిన గుగులోతు అశోక్, బలపాల శివారు లింగ్యతండాకు చెందిన మాలోతు వెంకటేష్, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన మార పల్లి విద్యాసాగర్ లను అదు పులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఎస్సై గోపిలు మాట్లాడుతూ మండలంలో అక్రమ రవాణాలకు తావులేదన్నారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడిన వారిపై పిడియాక్టు నమోదు చేస్తామన్నారు. అక్రమార్కులను పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బంది కె.బాలు, రామకృష్ణ, దిలీప్‌లను ఎస్పి అభినందించారు.

## విద్యుత్‌షాక్‌తో ఆరు పశువుల మృతి

మహబూబాబాద్,మే22,ప్రభాతవార్త



జిల్లాలోని సీరోలు మండలం మన్నెగూడెంలో విద్యుత్‌షాక్ గురై ఆరు పశువులు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. దీంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. దీనిపై విచారణ చేపడుతామని విద్యుత్‌శాఖ తప్పిదం ఉన్నట్లు నిర్ధారణ అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండలపార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

మహబూబాబాద్,మే22,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని మహబూబాబాద్ నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై సబ్‌స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

మరిపెడ,మే22,ప్రభాతవార్త



విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని ఎడ్జెర్లలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉప్పునూతల శ్రీను తనకున్న గేదెలను తన వ్యవసాయ బావి వద్దకు మేతకోసం తీసుకెళ్లగా బావి పక్కనే ఉన్న 63కెవి ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాధవశాత్తు పాడిగేదెకు విద్యుత్‌షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ సుమారు 50వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. సంఘటనా స్థలానికి స్థానిక మండల పశువైద్యాధికారి రమేష్ చేరుకొని పంచనామ నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో ఐకేసీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలులో జాప్యం జరగడం వల్ల అకాల వర్షాలతోటి రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజాపేట తహసిల్దార్‌కి బుధవారం వినతిపత్రం అందజేసారు. రైతులకు బోనస్‌గా ఇస్తానన్న రూ.500లను తక్షణమే ఇవ్వాలని, రైతుల రుణమాఫీ చేయాలని, సబ్సిడీ ధరలపైన విత్తనాలు క్రిమిసంహారక మందులు సప్లై చేయాలని, నకిలీ మందులు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, రాజాపేట మండలం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి లింగం పాల్గొని వినతిపత్రం సమర్పించారు. కరుణాకర్, పోశయ్య, దస్తగిరి, కర్ణాటక సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోల్తా పడిన ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం

**-కొడిశెల రోడ్డులో జరిగిన ప్రమాద దుర్ఘటన -రోడ్డు బాగాలేక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు**

**-చేతికి అందిన కొడుకు మృతితో శోకసంద్రంలో కుటుంబసభ్యులు, బంధువులు**

**-ఈ రోడ్డులో ఇది రెండవ ఘటన**

మేడారం, ప్రభాతవార్త :







అదుపు తప్పిన ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ కింద పడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన తాడ్వాయి మండలం కొడిశెల, ఒడ్డిగూడెం రోడ్డులో జరిగింది. రోడ్డు వెంబడి వెళ్తున్న ప్రయాణికులు చూసిన వెంటనే సమాచారం తెలిపారు. కొడిశెల సమీపంలోని చెక్కల తోగు వద్ద రోడ్డు పక్కనే ట్రాక్టర్ బోల్తా పడి ఉంది. దాని కింద డ్రైవర్ మృతిచెంది ఉన్నట్లు రోడ్డు వెంబడి వెళ్తున్న ప్రయాణికులు తెలిపారు. ఈ విషయాన్ని కొడిశెల, ఒడ్డిగూడెం, లింగాల గ్రామాల గిరిజనులకు సమాచారం తెలిసింది. కుటుంబసభ్యులు, బంధువులు, సంఘటన స్థలానికి చేరుకున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని గుండాల మండలం ధామెరతోగుకు చెందిన మొక్కటి రోహిత్ కొంతకాలంగా కుంజా బొజ్జి, రాములు వద్ద గల ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్ యజమాని కుమారుడు గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెంలో ఉంటున్నాడు. అతని వద్దకు ట్రాక్టర్‌తో బయలు దేరి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కొడిశెల వద్దకు చేరుకునే లోగా రోడ్డు బాగలేకపోవడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్‌పై ఉన్న మరో వ్యక్తి ప్రమాదాన్ని పసిగట్టి పక్కకు దూకాడు. ఆదమరిచి ఉండడం మూలంగా ట్రాక్టర్ కింద పడ్డారు. తలకు బలమైన గాయాలు తగిలి డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందినట్లు రెండవ వ్యక్తి తెలిపారు. ఈ విషయం తెలియడంతో కుటుంబసభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబాన్ని పోషించడానికి వచ్చిన తమ కుమారుడు ఇలా శవమై కనిపిస్తాడని తాము గ్రహించలేదని గుండెలో పగిలే విధంగా రోధించసాగారు. చాలాకాలంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబానికి పెద్ద దిక్కుగా అయ్యాడు. కుటుంబసభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. ఈ విషయం తెలియడంతో తాడ్వాయి పోలీసులు అక్కడికి చేరుకున్నారు. జరిగిన సంఘటనపై ఆరా తీసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సామాజిక ఆసుపత్రికి తరలించారు. కొడిశెల రోడ్డుకు జరిగిన రెండవ ప్రమాదమని ప్రయాణికులు తెలిపారు. వారం క్రితం లింగాల నుంచి హన్మకొండకు వెళ్తున్న కారు రోడ్డు బాగాలేక కొడిశెల అవతల చెట్టును ఢీ కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న ముగ్గురు గాయపడ్డారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-తూకంలో తేడాలు వస్తే ఉపేక్షించేది లేదు**

**-వర్షాకాలం పంట కోసం ఇన్సూరెన్స్ చేసుకోవాలి**

**-అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

*చిట్యాల, మే 22, ప్రభాతవార్త*



వేసవి కాలంలో వడగండ్ల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం మండలంలోఇ కైలాపురం గ్రామ శివారు లక్ష్మి నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ పారా బాయిల్డ్ రైస్ మిల్లు ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేపట్టారు. మిల్లు పరిసరాలను ఆశాంతం తిరిగి లారీ, ట్రాక్లర్లలోని ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులతో ప్రత్యేక్షంగా మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు, రైతులకు సహకరిస్తున్నారా, ఏదైనా ఇబ్బందులకు గురి చేస్తున్నారా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో, తూకం విషయంలో, ఏదైనా కొత విధిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొగుళ్లపల్లి, రేగొండ, టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని 26 దాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఓపిఎంఎస్ ద్వారా కేటాయింపులు చేశామని ఇప్పటివరకు నాలుగు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లుకు అప్పగించినట్లు ప్రతిరోజు 58 టన్నుల బియ్యం తయారుచేయడం జరుగుతుందని వర్షాకాలం సీజన్లో సీఎంఆర్ 200 మెట్రిక్ టన్నులు ఉండాల్సి ఉండగా త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మిల్లులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ యాజమాన్యం పై సంతృప్తి వ్యక్తం చేశారు. తేమ విషయంలో రైతులు మిల్లర్లకు సహకరించాలని రానున్న వర్షాకాలంలో పంటల బీమ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయబోతుందని బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలో పలు పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం ద్వారా జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని పాశగడ్డ తండా, లక్ష్మిపురుం తండ గ్రామ పాఠశాలలను సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల పురోగతిని బట్టి బిల్లులు సకాలంలో చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారాబైల్డ్ రైస్ మిల్ కు చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, రేగొండ మండలాల్లోని 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండిగ ఓపిఎంఎస్ ద్వారా కేటాయింపులు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ మిల్లుకు రవాణా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమశాతాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి రోజు మిల్లులో 58 టన్నుల బియ్యం వస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం సిఎంఆర్ ఇంకా 200 మెట్రిక్ టన్నులు ఆడాల్సి ఉందని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రాఘవేంద్ర, గోదాం ఇన్చార్జి, గంగాధరి రాజు, ఎంపిడివో శ్రీలత ఎంపిఓ రామకృష్ణ, పిఆర్డిఈ వెంకటేశ్వర్లు, విఓ అధ్యక్షురాలు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు

*కాటారం, మే 22, ప్రభాతవార్త*



మాజీ పిఏసిఎస్ చైర్మన్, బిజెపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి మంత్రి శ్రీధర్ బాబు మీద అనుచిత వాక్యాలను ఖండిస్తు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నారాయణ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గా ఉన్న సమయంలో రైతులని అనేక అంశాల్లో ఇబ్బందులకు గురిచేశారు. సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేసి వడ్లను కాలుస్తూ నిరసన తెలిపారు. తాలు పేరుతో రైతులు పండించిన వడ్లలో కట్టింగ్ చేసి రైతుల శ్రమను దొచుకున్నావనీ అధికారం పోవడంతో రైతుల మీద మొసలి కన్నీరు కారుస్తూ రైతులని రెచ్చ గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీ ప్రభుత్వ హాయంలో వడ్లు కొనుగోలు చేసిన అనంతరం నెలలు తరబడి వేచి చూసిన అకౌంట్ లో డబ్బులు జమ చేసేవారు కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వడ్లు కొనుగోలు చేసిన కేవలం రెండు నుండి మూడు రోజులలో రైతుల అకౌంట్ల లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల పక్షాన నిలిచి ఆదుకుంటాం అని తెలిపారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలియజేశారు. సమావేశంలో నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి, గద్దల రమేష్, భూపెల్లి రాజు, కుమ్మరి అశోక్, తదితరులు ఉన్నారు.

## గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, మే 22, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల మేళ

*భీయదేవరపల్లి ప్రభాతవార్త:*



వంగరలో భూసార పరీక్షల మేళా నిర్వహించడం జరిగింది. బుధవారం నవగ్రంధీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల జరిగిన అనంతరం సమన్వయకర్త తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షలు నిర్వహించడం వలన భూమిలోని ఏ స్థూల శిక్ష పోషకాల అవసరమైతే తెలుసుకోవడం జరుగుతుంది. అనాలోచితంగా అధిక రసాయ ఎరువుల వాడడం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి రాక రైతులు నష్టపోవడం జరుగుతందని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి సమాచారం ద్వారా నేలకు అవసరమయ్యే పోషకాల సామర్థ్యం పెంచి పంట దిగుబడి పెరిగి రైతులకు లాభం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, బిసిఐ క్షేత్ర సిబ్బంది రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలాలను సందర్శించిన ఏఎస్ఓల బృందం

*కాటారం, మే 22, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గంగారం గ్రామపంచాయితీ లో ఎఎస్ఓల బృందం మానేరు నదిని సందర్శించి దాని ద్వారా పంటలు పండించే వ్యవసాయ పొలాలను సందర్శించి అక్కడ రైతులతో వ్యవసాయం సంబంధిత విషయాలు అడిగి తెలుసుకున్నారు. పంట సాయం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నగదు ప్రొత్సాహకాలు ఎంత మేరకు ఉపయోగకరంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ మానేరు నది నుంచి నీరు అందనట్లయితే పంటలు పండించడానికి రైతులు అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. గంగారం గ్రామ పంచాయితీ లోని ఎస్‌హెచ్‌జి బృందాలు వేసిన విలేజ్ మ్యాప్ ని చూసి ప్రశంసించారు. స్థానికంగా పండించే వాణిజ్య పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వేసిన రంగవల్లులను వీక్షించి ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బిరెల్లి కరుణాకర్, ఆయా శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

**-సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నకల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని సిబిఐ మాజీ జేడి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు, యువకులు, నిజాయితీ పనులు రాజకీయాల్లోకి రావాలని, ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఒక వ్యాపారం చెడిపోతే ఆ వ్యాపారి మాత్రమే నష్టపోతారు. ఒక వ్యక్తి ఆరోగ్యం చెడిపోతే ఆ శరీరానికి మానరతమే నష్టం కానీ. రాజకీయాల్లో చెడు వ్యక్తులు, స్వార్థ పరులు, మోసగాళ్లు ఉంటే మానరతం మొత్తం సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి, ఉన్నత విద్యావంతులు, నిజాయితీ పరులు, ప్రజాసేవ పట్ల అంకితభావం గల యువత రాజకీయాల్లోకి రావాలి, రాణించాలని తపనడే వారిలో నేను ఒకర్ని అని అన్నారు. అందరికి సుపరిచితులు రాకేష్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఏనుగుల రాకేష్‌రెడినడ, ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి బిట్స్ పిలాని లాంటి ప్రిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఉన్నత విద్యనభ్యసించి, గోల్‌నడ మెడల్ కొట్టి అమెరికాలో కోట్లు సంపాదించే కొలువులు కాదని ప్రజా సేవ కోసం వచ్చారన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 3పై గల ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఒక మంచి భవిష్యత్ నాయకుడికి కాపాడుకోవాలన్నారు.

## సీతక్కను కలిసిన తెలంగాణ ఆర్టీసి ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ ఆర్టిసిలోని రిమూవల్స్ సస్పెండ్ అయిన సుమారు 1872 మంది నీ డ్యూటిలోకి తీసుకోవాలని ఈ విషయం సీతక్క ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఆర్టిసి ఉదనయమకారుల ఆకాంక్ష వేదిక చైర్మన్ గోదుమల కుమారస్వామి మంత్రి సీతక్కని కలిసి కోరారు. ఈ విషయమై స్పందించిన మంత్రివర్యులు సీతక్క తప్పకుండా మీ సమస్యలను ముఖ్యమంనరతి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నారగోరు శ్రీనివాస్, ఎలమంచిలి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి

**-మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

*పరకాల మే 22, (ప్రభాతవార్త*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాల పురపాలక సంఘం చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కోరారు. బుధవారం పట్టణంలోని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టులో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ మేరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను కోరారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలలోపే హామీలు నెరవేర్చామని



చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఆస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ సీఎం రేవంత్‌రెడ్డి చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల పక్షాన, నిరుద్యోగుల కోసం నిలబడి కొట్లాడిన మల్లన్నను పట్టభద్రులు ఆశీర్వదించాలని విజ్ఞప్తిచేశారు. గడిచిన పదేండ్ల నుండి ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతును వినిపించిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, రంజాన్ అలీ, న్యాయవాదులు పొన్నం రాజిరెడ్డి, లక్క శంకర్, సబీర్ వెంకటరమణ, రాజేందర్, రాజు, రమేష్, సురేష్, వేణు, యాదవ్, సూర్యం, రమేష్, రఫీ, ప్రవీణ్, రమేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, మే 22, (ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు తథ్యమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఉప ఎన్నికల్లో భాగంగా హన్మకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమాశంలో జడ్పిచైర్మన్, ఎంపి అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం మేదావులు ఆలోచించి ఓటు వేయాలని, చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే... ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ, బిట్స్‌పిలానీలో చదివిన విద్యాధికుడైన ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15వేల పట్టభద్రులను బిఆర్ఎస్ శ్రేణులు వారిని ప్రత్యక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని గమనించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి క్లష్టర్‌లో ఉన్న గ్రామాలకు ఆ గ్రామాల్లో ఉన్న వారిని బాధ్యులుగా చేస్తూ ఇంచార్జిలను నియమించాలన్నారు. ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్లకు డీడీలు కట్టించారు ఇవ్వడం మర్చిపోయారు

**-బీజేపీ పార్టీ హన్మకొండ జిల్లా గొర్లకాపర్ల విభాగం కన్వీనర్ వెంకటేష్ యాదవ్**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మం డల కేంద్రంలో బీజేపీ హనుమకొండ జిల్లా గొర్ల కాపర్ల విభాగం జిల్లా కన్వీనర్ ముస్కే వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో వివిధ గ్రామాల నుండి రెండవ విడత 2017 సంవత్సరంలో ఒక్కరూ రూ.32,250లను డిడి రూపంలో ప్రభుత్వానికి చెల్లించగా ఏడు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు గొర్రెలు కానీ డబ్బులు గానీ లబ్దిదారులకి రాలేదని వెంకటేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల కాపరులను నట్టేట ముంచిందని, ఇప్పటివరకు రెండవ విడత పంపిణీ చేయ్యక గొర్ల కాపర్లు అప్పుల పాలు అయినామని, ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం మా డబ్బులు కానీ యూనిట్లు మంజూరు చెయ్యాలని చెయ్యకపోతే పశువర్ధక శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ హెచ్చరించారు. వారితోపాటు బీజేపీ కార్యకర్తలు, గొర్ల కాపరుల విభాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు గొర్ల కాపరుల ఫఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును కలిసిన శ్యామల పరిరక్షణ కమిటీ సభ్యులు

**-ఎఫ్‌టీఎల్ లోపల ఉన్న ప్రతి అక్రమ కట్టడాన్ని కూల్చి వేయండి**

*హసన్‌పర్తి ప్రభాతవార్త:*

హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన శ్యామల చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో కలిశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారంలోని శ్యామల చెరువలోని భూమిని కబ్జాలు చేసి అక్రమంగా నిర్మించిన కట్టడాలను బెద్దపోసి బేసిమెంట్ కట్టిన అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యేను గ్రామస్తులు కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ ఈఈ, మునిసిపల్ కమీషనర్‌లకు ఫోన్ చేసి శ్యామల చెరువులో జరుగుతున్న కట్టడాల తొలిగింపును తొందరగా పూర్తి చేసి, రెండు మూడు రోజుల్లో ఇరిగేషన్ అధికారులు హద్దులు నిర్ధారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంగాల విక్రరీబాబు, ఆకుల కుమార్, చింతల లక్ష్మన్, బూర శరత్, నాతి సమ్మయ్య, బూర రాంరాజ్, బూర రామకృష్ణ, సంగాల నాగరాజు, బేతల్లి యాకయ్య, ఉప్పు ప్రభాకర్, గడ్డం భగత్, చల్ల సంతోష్, నాతి రమేష్, వల్లాల శ్రీధర్, పప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## "పాత్‌వే" పండ్ల బండ్లోళ్లకు పర్ణశాలలు

**-నడి రోడ్డుపై గుడారాలు**

**-చలనం లేని అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని ప్రధాన రహదారులు పండ్ల బండ్లోళ్ళకు గూడారాలుగా మరాయి. ప్రధాన రహదారులైన పరకాల, హన్మకొండ, హుజురాబాద్, అంబాల రహదారుల పక్కన పండ్ల(తోపుడు) బండ్ల పేరిట ఏకంగా తాము ఆక్రమించిన జాగల్లో పర్ణశాలల్లో నిర్మాణాలు చేసుకున్నారు. వాటిలో కూలర్లు నిరంతరం నడుసూనతనే ఉంటాయి. అదే చోట అనేక కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. అయినా పురపాలక సంఘం ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చరనయలు తీసుకోవడం లేదు. దాంతో వేలాది రూపాయలు అద్దె చెల్లించుకుంటూ వ్యాపారం చేసుకునే వారి ముందు పర్ణశాలల్లాంటి గుడారాలు ఏర్పాటు చేసుకొని అటు వ్యాపారులను, ఇటు వాహనదారులను జనాలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. వారికి ఎలాంటి పన్నులు, బిల్లులు



కట్టాల్సిన అవసరం లేదు. అయినా దర్జాగా ఉత్త పుణ్యానికి రోజు వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వారి నోటి దురుసు తనానికి జడిసి లక్షలాది రూపాయల అద్దె చెల్లించుకున్న వ్యాపారులు ఏమి చేయలేక పోతున్నారు.

**ఆర్అండ్‌బి శాఖ ఏంచేస్తోంది....**

పాత్‌వేలను ఆక్రమించి రహదారులకు ఆటకంగా మారిన పండ్ల వ్యాపారులు, పాత్‌వేలను ఆక్రమించి పర్ణశాలలను నిర్మించుకున్న ఆర్అండ్‌బి అధికారులు ఏంచేస్తున్నారని జనం ప్రశ్నిసునతన్నారు. వేలాది రూపాయల అద్దె చెల్లిస్తున్న వ్యాపారుల పాలిట ఆటంకంగా మారిన ఆ పండ్ల బండ్ల గుడారాలపై చరనయలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సలహాలను పాటించకుండా ఇష్టారీతిన రహదారుల వెంట పండ్ల వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వ్యాపారం మూసేసిన తర్వాత కూడా ఆ బండ్లను ఇంటికి తీసుకుపోరు. ఆ రహదారుల వెంట నిలిపి పోతారు. ఇటీవల ఒక కారు మూడు పండ్ల తోపుడు బండ్లపై నుంచి దూసుకుపోవడం గమనార్హం. అయినా గత కొన్నేళ్లుగా వంశపారం పరనయంగా పండ్ల వ్యాపారం చేస్తున్న వారికి ఇప్పటివరకు ఇలాంటి ఆటంకం లేకపోవడంతో వారి ఆరాచక రాజ్యమే కొనసాగుతోంది. ఇపనపటికైనా అధికారులు స్పందించి జనాలకు మేలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పుర ప్రముఖులు చెబుతున్నారు.

## కార్యకర్తను పరిమర్శించిన మాజీ ఎమ్మెల్యే

*పరకాల, మే 22, (ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకుడు చెరుకు సుధాకర్‌తో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాపడుతుండగా బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధర్మారెడ్డి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి తదితరులు ఉన్నారు.

## ఎండ దెబ్బకు చెట్ల కింద సేద తీరుస్తున్న వృద్ధులు

**-చెట్లతోనే మానవునికి మనుగడ**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎండ దెబ్బకు చెట్లు గుర్తుకు రాగా చెట్ల కిందనే సేద తీర్చుకుంటున్న వృద్ధులు మాట ముచ్చట మాట్లాడుకుని ఎండ దెబ్బకు సేద తీర్చుకోవడం గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ కనిపిస్తూనే ఉంటుంది. చెట్లు లేకపోతే ప్రాణం మానా ఇష్టం వాటిల్లుతుందని తెలిసినప్పటికీ చెట్లను నరికివేతలో ప్రజలు ముందుంటారు కానీ చెట్లతోటి శతకోటి జీవరాశులకు జీవాన ఆధారం అని ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. చెట్లు లేకపోతే మనుగడ ఉండదని వృద్ధులు తెలియజేస్తున్నారు. చెట్ల కిందనే నీడతోపాటు ప్రాణం హాయిగా ఉంటుందని వృద్ధులు, దివ్యాంగులు తెలియజేస్తున్నారు. దామెర గ్రామంలో పంచాయతీ ఆఫీస్ దగ్గర మూడు వేప చెట్లు ఉన్నందున చల్లటి వాతావరణం ఉండడం వల్ల గ్రామ వాసులు చెట్ల కిందనే ఉదయం నుండి సాయంకాలం దాకా ఉండి సేద తీర్చుకోవడం ఆనవాయితీగా కనిపిస్తుంది.

# అర్హత కలిగిన వారికే మెడికల్ పోస్టులు ఇవ్వాలి

### నియామకాలు పారదర్శకంగా జరుగాలి

### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, మే 22, ప్రభాతవార్త :** ములుగు మెడికల్ కాలేజీకి కావాల్సిన సిబ్బంది నియామకంలో ఎలాంటి అవకతవకలు పాల్పడితే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ములుగు జిల్లా అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతమని, కేసిఆర్ అందుకే ములుగును జిల్లాగా ప్రకటించి మెడికల్ కాలేజీని మంజూరు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ పోస్టుల నియామకంలో అన్ని రకాలుగా అర్హత కలిగిన విద్యావంతులకు సీనియర్ మెడికల్ సర్వీసెస్ కలిగిన మెరిట్ కలిగి వారికి పోస్టుల్లో నియామకం చేపట్టాలని తెలిపారు. సంబంధిత అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని జంపన్న నాయక్ సూచించారు.

## తునికాకు కాంట్రాక్టర్ల ఆశలు ఫలించేనా ?

### ఏప్రిల్‌లో ముందస్తుగానే కురిసిన వర్షాలు

### అడవులు కాలక మొలవని తునికి మొక్కలు

### ఈ వారం కుండపోత వర్షాలతో తడిసిన తునికాకు కట్టలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** తునికాకు కాంట్రాక్టర్ల ఆశలు ఫలించేనా ? అనేది ప్రశ్నార్థకంగా అయింది. ఈ వారం రోజులుగా కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. మే 17 నుంచి ఏజెన్సీ మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కూలీలు తెచ్చిన తునికాకు కట్టలను కళ్లాల్లో ఆరబెడుతున్నారు. ఈ క్రమంలో వర్షాలు కురిస్తే నీళ్ళన్ని నిలుస్తున్నాయి. ఇసుక, మట్టి కట్టలపై చేరుకున్నాయి. తడిసి కట్ట ఆరకపోగా నల్లగా మారింది. పొద్దై పోవడంతో నష్టపోతామని గ్రహించిన కాంట్రాక్టర్లు కళ్ళెదారులతో తీసుకున్న తునికాకు కట్టలను కళ్ళల్లో ఆరబెట్టారు. ఇదిలా ఉండగా ప్రారంభంలో మొదెం పనులు వెంటనే అడవుల్లో చేయించినట్లు అయితే చెట్లకు గల ఆకులు వేపుగా పెరిగేయి. అంతేకాకుండా అడవుల్లో నింపు అంటిచినట్లు అయితే ఎండిన ఆకులు, ఫలములు కాలి అడవుల్లో సాఫీగా తునికాకు చెట్లు పెరిగేందుకు దోహదపడేది. వర్షాలు సమయానికి కురిస్తే మొక్కలు మొలిచేది. కానీ అడవుల్లో సరిగ్గా నిప్పు పెట్టక కాలలేదు. మళ్ళీ వర్షాలు అనుకూలంగా కురవలేదు. ఎండి రాలిన ఆకులు, ఫలముల వలన మొక్కలు మొలవలేదు. ఆకుల సేకరణ సమయానికి అనుకూలంగా లేకపోవడం జరిగింది. ఏప్రిల్ చివరి వారం నుంచి మే మొదటి వారం లోగా 15 రోజుల పాటు ఆకాశం మేఘావృతమై కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పుడేమో సేకరించిన తునికాకు కళ్ళల్లో కట్టలకు కుండపోత వర్షం పడి తునికాకు సేకరణ ఆటంకం అయ్యే విధంగా నెలకొంది. మళ్ళీ ఆ నష్టాన్ని భర్తీ చేయాలంటే జూన్ 5 వరకు ఆకు సేకరణ చేయాల్సి వస్తుందేమోనని తునికాకు కాంట్రాక్టర్లు సందిగ్ధంలో ఉన్నారు. గతంలో వలెనే వర్షాలు అనుకూలిస్తే బాగుండేదని అన్నారు.





# మూడేళ్ల కాలంలో ముప్పైఏళ్ల విధ్వంసానికి పాల్పడిన వీసీ..!

### ఏబీవీపీ కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యుడు రాంబాబు



**ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్సిటీ గత బీఆర్ఎస్ పాలనలో తన అస్తిత్వాన్ని కోల్పోయిందని, అర్హత అనుభవం లేని ఒక అవివేకి అయిన తాటికొండ రమేష్‌ను కేవలం ప్రైవేటు విద్యావ్యాపారి అయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి మిత్రత్వమే అర్హతగా వైస్‌ఛాన్సలర్‌గా నియమిస్తే అతని మూడేళ్ల కాలంలో ముప్పైఏళ్ల విధ్వంసానికి పాల్పడినట్లు ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు ఆరోపించారు. ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు రాంబాబు హాజరై మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ విద్యాప్రదాయని, తొలి తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన ప్రతిష్టాత్మకమైన కాకతీయ యూనివర్శిటీ గత బీఆర్ఎస్ పాలనలో తన అస్తిత్వాన్ని కోల్పోయిందని, అర్హత అనుభవం లేని ఒక అవివేకి అయిన తాటికొండ రమేష్‌ను కేవలం ప్రైవేటు విద్యావ్యాపారి అయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి మిత్రత్వమే అర్హతగా వైస్‌ఛాన్సలర్‌గా నియమిస్తే అతని మూడేళ్ల కాలంలో ముప్పైఏళ్ల విధ్వంసానికి పాల్పడినట్లు ఆరోపించారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి తన కోటరీని కీలకమైన బాధ్యతల్లో ఉంచి విద్యార్థులను, అధ్యాపకులను, నాన్‌టీచింగ్‌స్టాఫ్‌ను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. భూకబ్జా కోరులను, అవినీతి అధికారులను వెంటవేసుకుని పాలన సాగించాడని, అలాంటి వారిపై అనేసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదంటే వారు చేసిన ప్రతీ అవినీతి కార్యక్రమంలో రమేష్‌కు వాటా దక్కిందని ఆరోపించారు. గతంలో పీహెచ్‌డీ ప్రవేశాల్లో రాత్రికి రాత్రే నిబంధనలు మార్చి తన అనుయాయులకు సీట్లు అమ్ముకున్నాడని, అన్యాయాన్ని ప్రశ్నించిన విద్యార్థులపై పోలీసులచే దాడిచేయించి కేసులు పెట్టించి జైలుకు పంపిన ఘనత పదహారేళ్ల పీహెచ్‌డీ చేసిన రమేష్‌దని, విద్యార్థులు సాక్ష్యాలతో సహా బహిరంగ చర్చకు సిద్ధం అంటే తోకముడిచాడని ఎద్దేవా చేశారు. పీహెచ్‌డీలకు సంబంధించిన మొత్తం రికార్డులను టాంపరింగ్ చేశారని ఆరోపించారు. అతనికి నచ్చిన వారికోసం ఏమైనా చేస్తాడని, నచ్చకపోతే తొక్కేసుడే పనిగా పెట్టుకొని ఈ మూడేళ్ల పాలన చేశాడని ఆరోపించారు. 90శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకునే ఈ విశ్వవిద్యాలయంలో వందశాతం నుంచి 1800శాతం వరకు ఫీజులు పెంచి విద్యకు దూరంచేసిన నీచుడు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ అవినీతి జలగ మీద ఆధారాలతో సహా అనేకసార్లు ఎమ్మెల్యేలకు, మంత్రులకు విన్నవించినా ఫలితం లేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అలాగే తాటికొండ రమేష్‌ను కస్టడీలోకి తీసుకొని విచారించాలని డిమాండ్ చేశారు. ఆయన అనుచరులైన భూకబ్జాకోరు అశోక్‌బాబు, మల్లికార్జున్‌రెడ్డినడ, వాసుదేవరెడ్డి, మల్లారెడ్డి,సదానందంను విధులనుంచి తొలగించి సెలవుపై పంపి విచారించాలని, అలా చేస్తేనే నిజాలు నిగ్గు తేలుతాయని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనివర్సిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్రనాయకులు గట్టు ప్రశాంత్, సాయి, చంద్రశేఖర్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు రాజు,లక్ష్మణ్,రాజేష్,విష్ణు పాల్గొన్నారు.

## నేడు వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

**రఘునాథపల్లి, మే 22 ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి వేణుగోపాలస్వామి గుట్టపై గురువారం శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ మధ్యాహ్నం 12.30గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తామన్నారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

# ములుగు వార్త

## ఉత్తర్వులు అందిన ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు ఇవ్వాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



**ములుగు, మే 22, ప్రభాతవార్త :** ఉత్తర్వులు అందిన ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని, ప్రస్తుతం ఈ ప్రభుత్వం కూడా ఇబ్బందిపెడితే ఊరుకునేది లేదని ఆయన తెలిపారు. మార్చి 4వ తేదీన అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని అన్నారు. ఎంపీ ఎన్నికల కోడ్ కారణంగా పోస్టింగ్‌లు ఇవ్వడం కుదరలేదని, అయితే గత మూడు నెలలుగా పోస్టింగ్‌ల కోసం ఎదురు చూస్తున్నామని, ప్రస్తుత పరిస్థితి అటు ప్రైవేటు పాఠశాలలో పనిచేయకుండా ఇటు ప్రభుత్వ పోస్టింగ్ లకు ఆలస్యం వల్ల ఎందరో ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పోస్టింగ్‌లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేష్, స్వామి, రాంప్రసాద్, బాలు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు శుభాకాంక్షలు

### పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో వివిధ విభాగాలలో వారానికి 16పీరియడ్స్‌తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి చాంబర్‌లో గత ఎనిమిది రోజు సమ్మెలో భాగంగా నూతనంగా కేయూ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్‌గా నియమించబడిన ఐఏఎస్ వాకాటి కరుణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పార్ట్‌టైం అధ్యాపకులు మాట్లాడుతూ కేయూలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని కోరారు. గతంలో హయ్యర్ ఎడ్యుకేషనల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పనిచేసిన వాకాటి కరుణకు పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు తెలుసుకాబట్టి ఇప్పుడు మీరే వీసీగా నియమించబడ్డారు కావట్టి మ సమసస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. వీసీగా చార్జి తీసుకున్న తరువాత మేము మీ వద్దకు వచ్చి కలిసి మా సమస్యను మరొకసారి విన్నవించుతామని తెలిపారు. గత పదమూడేళ్లుగా ఈ సమస్య నడుస్తున్నదని 2023,జనవరి 4వ తేదీన అంబేద్కర్ భవన్‌లో వాకాటి కరుణ, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కేయూ వీసీ రిజిస్ట్రార్ నవీన్ మిట్టల్, పార్ట్‌టైం సమస్యపై చర్చించారని అందులో వారికి న్యాయం చేయాలని సూచించారు కాబట్టి మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో డా.భాగ్యమ్మ, డా.వినోద, డా.దేవోజీనాయక్, డా.నరేందర్‌నాయక్, డా.లక్ష్మీనారయణ, డా.సుధీర్, డా.మాధవి, డా.సృజన, వాణి, కళ్యాణిప్రియ, డా.శ్రీనివాస్, మౌనిక, సుజాత, డాక్టర్ రజని, జ్యోత్స్న, రజిత, హరికుమార్, విజయ, కవిత, కిరణ్, డాక్టర్ అన్నపూర్ణ, పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.






# బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు




ఏటూర్‌నాగారం, మే 22, ప్రభాతవార్త: బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని గుర్రాలబావి గొత్తికోయ ఆవాస గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సంక్షేమ అధికారిణి సర్వలత లెనినా మరియు ఏటూర్‌నాగారం సిడిపివో హేమలతలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు మరియు బాలలపై లైగింక వేధింపులు, ఇతర హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహం బాలిక అభివృద్ధిని నిరోధకమని, చదువుతోనే బాలికల ఎదుగుల సాధ్యమని వారు అన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండకుండా వివాహం చేయవద్దని, 21 సంవత్సరాల వరకు బాలురకు వివాహం చేయవద్దని అవగాహన కల్పించారు. 6 సంవత్సరాల లోపు పిల్లలందరినీ తప్పని సరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో మైనర్ పిల్లలు లైగింక వేధింపులు ఎక్కువవుతున్నాయని, సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే తమ గ్రామ స్థాయి సిబ్బంది అంగన్‌వాడీ టీచర్ల దృష్టికి తీసుకు వస్తే బాలికలను రక్షించి వారికి చట్టపరమైన భద్రత కల్పించడం జరుగుతుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల సదనం సూపరింటెండెంట్ సుమతి, పరిరక్షణ అధికారి హరికృష్ణ, సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీ విద్య, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు లాభాలెంత....కార్మికుల వాటా ఎంత...?

**ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు మాసాలు**

**లాభాల విషయంలో స్పష్టత ఇవ్వని సింగరేణి**

**భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపనీలో ప్రతి ఏటా ఆర్జించిన లాభాలను ప్రకటించటంలో జాప్యం చేస్తున్నది. ఓ వైపు వచ్చిన లాభాల విషయంపై స్పష్టత రాకపోగా అందులో నుండి కార్మికులకు వాటా విషయం ప్రకటించాల్సి ఉంది. కార్మికుల శ్రమ శక్తితో సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్న క్రమంలో ప్రతి ఏటా వాటాను చెల్లించటంలో యాజమాన్యం మాత్రం జాప్యం చేయటం పట్ల కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ప్రతి ఏటా అనాదిగా వస్తున్న వాటాను చెల్లించే విషయంలో పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నా, నేడు బంగారు కలలు కన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నా అదే పరిస్థితి నెలకొనటం పట్ల కార్మిక కుటుంబాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2023=24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యంను దాటిన సింగరేణి సంస్థ రెండు మాసాలు గడుస్తున్నా ఆర్జించిన లాభాలను ప్రకటించటంలో తాత్సార్యం చేస్తున్నది. అయితే వార్షిక లాభాలతో కార్మికుల వాటా ముడిపడి ఉంది. దీంతో సంస్థ ఆర్జించిన లాభాలు తేలాల్సి ఉండగా వాటాను సైతం ప్రకటించాల్సి ఉంది. ప్రతి ఏటా సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను పెంచుతున్నప్పటికి కార్మికులు మరింత ఉత్సాహంతో పని చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి సంస్థను అగ్రభాగానా నిలిపి లాభాల్లో దునుకు పోయేందుకు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. లాభాల వాటా కోసం సమ్మె బాట పడితే కాని సంస్థ స్పందించే అవకాశం ఉండేది కాదు. 1999 నుండి 26 ఏళ్లుగా సింగరేణి కార్మికుల అంకుఠిత దీక్ష ఫలితంగా లాభాలను వరుసగా గడించటం జరుగుతున్నది. అయితే దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ చెల్లించని విధంగా సింగరేణి పరిశ్రమలోని ఉద్యోగులకు ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను వాటా కింద పంపిణీ చేయటం జరిగింది. 1999-2000లో అప్పటి సీపీఐ, ఏఐటియుసి నాయకుల చొరవతో 10 శాతంతో మొదలైన వాటా ప్రతి ఏటా పెరుగుతున్నది. సింగరేణి యాజమాన్యం వాటా పెంచుతున్నందున రెట్టింపు ఉత్సాహంతో కార్మికులు సైతం అదే రీతిలో ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచటంలో తమ రక్తాను చెమటగా మార్చి పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సారి గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాల్లో మాత్రం 35 శాతం వాటాను ఇవ్వాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

| సింగరేణి 8 ఏళ్లుగా సాధించిన లాభాలు | | | |
|---|---|---|---|
| ఏడాది | లాభాలు(కోట్లలో) | వాటా(శాతంలో) | చెల్లించింది (కోట్లలో) |
| 2015=16 | 1001.17 | 23 | 230.26 |
| 2016=17 | 395.38 | 25 | 98.84 |
| 2017=18 | 1212.00 | 27 | 327.27 |
| 2018=19 | 1766.00 | 28 | 493.00 |
| 2019=20 | 933.00 | 28 | 278.04 |
| 2020=21 | 272.20 | 29 | 79.06 |
| 2021=22 | 1227.00 | 30 | 368.00 |
| 2022=23 | 2222.00 | 32 | 711.00 |

**1999-2000 నుంచి కార్మికులకు లాభాల వాటా..**

సింగరేణి పరిశ్రమ 1999కు ముందు ఖాయిలా పడి మూతపడే దిశగా పయనిస్తున్న క్రమంలో నాటి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల సీఎం చంద్రబాబునాయుడు సంస్కరణలకు తెరతీశాడు. అదే సమయంలో సీపీఐ ఎంపి, ఏఐటియుసి జాతీయ నాయకుడుగురుదాస్‌దాస్ గుప్తా ఆధ్వర్యంలో నాయకులు సింగరేణిలో సమ్మెల నివారణతో పాటు ఉత్పత్తి పెంపుకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సింగరేణిలో లాభాలు వస్తే కార్మికులకు వాటా ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా సీఎం స్పందించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో గని కార్మికులు సంస్థను కాపాడుకోవటం కోసం ఉత్సాహంగా పని చేసి నిర్దేశిత లక్ష్యంను సాధించటంతో పాటు లాభాలను ఆర్జించుటకు కారకులయ్యారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం 1999-2000 నుండి వాటాను మొదటి సారిగా 10 శాతం ఇవ్వటం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా వాటాను అధికారంలో ఉన్న పాలక ప్రభుత్వం వాటాను పెంచుతూ వచ్చింది. సింగరేణి యాజమాన్యం ఏటా ఆర్జించే లాభాల నుండి వాటాను ప్రకటించటం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదికలను పంపిన అనంతరం పరిశీలన చేసిన తర్వాత వాటాను ప్రకటించటం జరుగుతుంది. గత ఏడాది లాభాల వాటాను 32 శాతం ప్రకటించి కార్మికులకు అందజేయటం జరిగింది. ఈ సారి మరింత పెంచే అవకాశాలు కనబడుతున్నాయి. కాగా వచ్చే నెల 4 వరకు ఎన్నికల కోడ్ ఉన్న దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా లాభాలను ప్రకటన చేసి వాటాను తేల్చటం కోసం సీఎంకు నివేదిక ఇచ్చేందుకు సింగరేణి అధికారులు ఇంటర్నల్ ఆడిట్‌ను వేగవంతం చేస్తున్నాయి. ఈ విషయం ఎన్నికల కోడ్ ముగిసే వరకు బయటకు వచ్చే అవకాశాలు కనబడటం లేదు. కార్మికుల మాత్రం త్వరలో లాభాలను ప్రకటించి వాటాను సైతం తేల్చి అందజేయాలని కోరుతున్నారు.

# హనుమాన్ స్వాముల పాదయాత్ర

**హనుమాన్ ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి: మంత్రి సీతక్క**



ఏటూర్‌నాగారం, మే 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని హనుమాన్‌మాలదారుల స్వాములు బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి దైవ క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరగా, ఇట్టి కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ హనుమాన్ ఆశీస్సులు ప్రజలపై, భక్తులపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు గాడిచర్ల సాంబయ్య, ఇర్సవడ్ల సంతోష్,, గంపల శివకుమార్,, రాజేష్, నాగరాజు, తదిర మాలాదారణ స్వాములు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం

**ఈ నెల 24వ తేదీన ప్రవేశ పరీక్ష**

**వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా॥ బైరి ప్రభాకర్**

**వరంగల్ కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలోని 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్- ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కొసం జరిగే పాలీసెట్ -2024ను మే 24వ తేదీన ఉ॥ 11.00 గం నుండి మ. 1.30 గం వరకు నిర్వహించనున్నట్లు, ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి సర్వం సిద్ధం చేసినట్లు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా॥ బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1,00,000 మంది అభ్యర్థులు హాజరవుతున్న ఈ పరీక్షకు వరంగల్ నగరంలోని 12 కేంద్రాల నుండి 5624 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అన్నారు. కావున విద్యార్థులు ఉ॥ 10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని ఓఎంఆర్ షీట్‌లోని రెండు వైపులలోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుందని అన్నారు. అదేవిధంగా పరీక్ష రాసే విద్యార్థులు తమ వెంట హెచ్ బి/2బి బ్లాక్ పెన్సిల్, ఎరేసర్, బ్లూ, బ్లాక్ బాల్ పెన్ తప్పక తెచ్చుకోవాలని, పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడని అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, గుర్తింపు పొందిన ఐడి కార్డ్ (ఆధార్ కార్డు) తెచ్చుకోవలెనని సూచించారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రంలోని సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు అనుమతించబడవని అన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయం, వెటరినరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని వరంగల్ నగరంలో 12 కేంద్రాలలో పరీక్షల నిర్వహించబడుతుందని తెలిపారు.




# విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో ఏఈవో శ్రీ కన్య బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎవరైనా తక్కువ రేటుకిస్తామని చెప్పిన నమ్మవద్దని, విత్తనాలు కొనేటప్పుడు ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలను కోరారు.భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.నకిలీ ఎరువులు కొనుగోలు చేసి నష్టపోవద్దన్నారు.ఈ సమావేశంలో రైతులు నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు పెద్ద బుచ్చయ్య, పుచ్చకాయల ఉపేందర్, పోట్ల రామయ్య, నల్లమోతు చిన్న కోటయ్య, నల్లమోతు బసవయ్య, అచ్చయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు,ఏపూరి రామలింగయ్య, కొంగర వెంకటేశ్వర్లు, నల్లపాటి భద్రయ్య, నల్లపాటి వెంకటేశ్వర్లు, సామినేని వెంకటేశ్వర్లు, సామినేని రామ లింగయ్య, నల్లమోతు మాధవరావు పాల్గొన్నారు.



# పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

### -ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్



మరిపెడ,మే22,(ప్రభాతవార్త)

పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మరిపెడ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగిస్తారన్నారు. ఈ నెల 27న జరుగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నేడు జరిగే సన్నాహక సమావేశానికి నియోజకవర్గంలోని పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, ఐలమల్లు, అజీజ్, విజయనాయక్, రవినాయక్, అఫ్జల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాల్లోనే మొలకెత్తిన ధాన్యం

### -ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతుల వేడుకోలు

చెన్నారావుపేట, మే 22, (ప్రభాతవార్త)

చేతికి అందిన పంట ఇంటికి చేరకుండానే పంట పొలంలోనే ధాన్యం మొలకెత్తడంతో రైతన్నలు సర్వం కోల్పాయామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటనలు మండలంలో కనిపిస్తున్నాయి. ఎప్పటి మాదిరిగానే రైతులు ఈ ఏడాది యాసంగిలో వరి పంటలు సాగు చేశారు. తొలుత పంటలు ఏపుగా పెరగడంతో రైతన్నలు సంతోషించి ఎలాగు అప్పులు తీరుతాయని గుండెధైర్యంతో ఉండిపోయారు. అలాంటి రైతులకు అకాల వర్షానికి తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షం మండలంలో పంటలను నట్టేట ముంచింది. వరి కోతలు ముమ్మరంగా సాగుతుండగా మరోపక్షం గడిచిందంటే పంటలన్ని చేతికందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పంటలను నేలకేసింది. ఇందులో భాగంగానే పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన నాంపెల్లి స్వామి, జన్ను రవి అనే రైతులు ముగ్దుంపురం చెరువు ఆయకట్టు క్రింద వేసిన వరివట నీటి ముంపుకు గురైంది. దీంతో ధాన్యం మొలకెత్తి అప్పుడే వేసిన వరి



నాటులాగా దర్శనమిస్తుంది. ఈ పంటను చూసిన బాధిత రైతులు కన్నీరు పెట్టుకుంటూ సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడి కూడా చేతికందని పరిస్థితి నెలకొందన్నారు. ఇలానే మండలంలో సైతం పలు గ్రామాల్లో ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి దెబ్బతిన్న పంటల రైతులను ఆదుకునేలా చూడాలని వారు వేడుకుంటున్నారు.

# అమ్మ ఆదర్శపాఠశాలల పనులు తనిఖీచేసిన అదనపు కలెక్టర్

పాలకుర్తి, మే 22 (ప్రభాతవార్త) :

పాలకుర్తి మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ధ్యేయంగా నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం తనిఖీచేశారు. మండలంలో ఎంపిక చేసిన 29ప్రభుత్వ పాఠ శాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని ఎన్‌టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, పాలకుర్తిలను స్వయంగా పర్యవేక్షణ చేసి పలుసూచనలు చేశారు. జూన్ 1వ తేదీలోపు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేసి పాఠశాలలు ప్రారంభించే లోపు సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. పాఠశాల అభివృద్ధి పనులను ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలని కోరారు. ఈపాఠశాలల తనిఖీలలో భాగంగా డీఆర్‌డీఓ మొగులప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఎంపీడీవో రాములు, మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఏఈలు సామంత్, శశిధర్‌రెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నవీన ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# మల్హర్ మండల రూపు రేఖలు మారుస్తాం

### -తాడిచర్లలో మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు..

మల్హర్‌రావు, మే 22, (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ దేవతలు శ్రీబొడ్రాయి, శ్రీదేవి, భూదేవి, పోచమ్మ పోతురాజుల విగ్రహ పునఃప్రతిష్టాపన చేసి సంవత్సరం గడిచిన సందర్భంగా గ్రామదేవతల మారు కొలుపునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మవార్ల దయతో పిల్లలు పెద్దలు సంతోషంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పసిడి పంటలు పండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గడిచిన 25 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీకి తాడిచెర్ల మద్దతు పలకడం జరిగిందని తద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందని తాడిచెర్ల మరియు మల్హర్ రావు మండలాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు వివిధ గ్రామాలలో త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణాలు చేపట్టి రోడ్డు మధ్యలో డివైడర్‌ను ఏర్పాటు చేస్తూ సోలార్ సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని దానికి సంబంధించిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాడిచర్ల భూపాలపల్లి రహదారి పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జి నుండి తాడిచర్ల మీదుగా పెద్దతుండ్ల, కిషన్ రావు పల్లె గ్రామాలను పూర్తిగా సుందరీ కరణ పనులు చేపడతామని



గతంలో ఎన్నడు చూడని సరికొత్త అభివృద్ధిని చేసి చూపిస్తామని మంత్రి అన్నారు. అదేవిధంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న డేంజర్ జోన్ సమస్యపై విద్యుత్ శాఖ మంత్రి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనిపై త్వరలోనే తీపి కబురు అందిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయిత కోమల రాజురెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కొండా రాజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, ఒన్న తిరుపతిరావు, మాజీ ఉపసర్పంచ్ కేసారం చంద్రయ్య నాయకులు బొబ్బిలి రాజు, దానవునేని సురేష్ రావు, ఇందారపు ప్రభాకర్, తిర్రి అశోక్ గౌడ్, కుంట సదానందం, దుద్దుల సత్యం, అల్లాడి సురేష్, పుప్పాల రాజు, పేరాల మురళీధర్ రావు మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగులమ్మతల్లికి మొక్కు చెల్లించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

మల్హర్‌రావు, మే 22, (ప్రభాతవార్త)



మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయితీ పరిధిలో గల ప్రసిద్ధ వనదేవతగా పేరుపొందిన నాగులమ్మ గుడిని బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. మండల వైస్ ఎంపీపీ రుద్రారం ఎంపిటిసి సభ్యురాలైన బడితల స్వరూప రాజయ్య ఎన్నికల సమయంలో శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో గెలిస్తే నాగులమ్మ తల్లికి 116 కొబ్బరికాయలు కొడుతా అని మొక్కుకున్నారు. అందులో భాగంగానే బుధవారం మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, జిల్లా నాయకులు అయిత కోమల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు లకావత్ సవేందర్, మండల యూత్ నాయకులు గడ్డం క్రాంతి, కొయ్యూరు మాజీ సర్పంచ్ కోడూరు మమత, మల్హారం ఎంపిటిసి ప్రకాష్ రావు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతులకు 60% సబ్సిడితో జీలుగ విత్తనాలు

### -మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్

మహాముత్తారం, మే 22, (ప్రభాతవార్త)

మహాముత్తారం మండల రైతులకు 60% సబ్సిడిపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయడానికి, పిఎసిఎస్ మహాముత్తారం వద్ద బస్తాలు అందుబాటులో ఉంచడం జరిగిందని మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. 30 కిలోల బస్తా పూర్తి ధర రూ. 2,790/-, సబ్సిడిపై రైతు చెల్లించ వలసిన ధర రూ. 1,116/- అని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్, పట్టా పాస్‌బుక్ తో రైతు వేదిక వద్ద ఏఈఓ తో పర్మిట్ నెంబర్ తీసుకోని, పిఏసిఎస్ మహాముత్తారం కార్యాలయంలో బస్తాలు తీసుకోవాలని తెలిపారు. జీలుగ విత్తనాలు వాడి భూసారం పెంపుకోవచ్చని, రసాయన ఎరువుల ఖర్చును తగ్గించవచ్చాన్నారు. ఆదేవిధంగా యాసంగి లో వరి వేసిన రైతులు, పంట కోత అనంతరం మిగిలిన వరి కొయ్యలను నేలలోనే ఖచ్చితంగా కలియదున్ని భూసారం పెంచుకోవాలన్నారు. కలియదున్నిన తరువాత త్వరగా కుళ్ళడానికి 3 బస్తాలు సింగిల్ సూపర్ పాస్ఫెట్ వాడాలని అన్నారు. అలాకాకుండా వరి కొయ్యలు కాల్చితే భూములు చౌడుగా మారుతాయని, కావున ఏ ఒక్క రైతు కూడా వరి కొయ్యలు కాల్చకూడదని సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఆదరించాలి

### -మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే22,(ప్రభాతవార్త)

ఈ నెల 27న జరిగే ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కోరారు. బుధవారం ఆర్తిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టభద్రులందరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకో వాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఉన్నత విద్యావంతుడని అలాంటి వ్యక్తి చట్టసభల్లోకి వెళితే విద్యార్థులకు, పట్టభద్రులకు న్యాయం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో బెల్లంపెట్టి మోచేతిని నాకిస్తుంది..!

### -బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నిరుద్యోగులను గత ప్రభుత్వాలు మోసం చేశాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ప్రభుత్వం కూడా అరచేతిలో బెల్లంపెట్టి మోచేతిని నాకిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్రెడ్డి అధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీ గార్డెన్లో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నిరుద్యోగులను గత ప్రభుత్వాలు మోసం చేశాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ప్రభుత్వం కూడా అరచేతిలో బెల్లంపెట్టి మోచేతిని నాకిస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని బీజేపీని గెలిపిస్తామని సమస్యల పరిష్కారం కోసం ముందుండి కొట్లాడండి అని చెపుతున్నారన్నారు. కేసీఆర్ నిరుద్యోగులకు రూ.3116భృతి ఇస్తానని ఐదుపైసలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల కళ్లలో మట్టికొట్టారని, అదేవిధంగా రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీ సమోంలో 4వేల రూపాయల భృతి ఇస్తానని రేవంత్రెడ్డి ప్రామీస్ చేశారు కానీ ఇప్పటికీ ఇవ్వలేదని, తాము నిరుద్యోగుల సమస్యలకోసం బీజేపీ తరుపున కొట్లాడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు డీఏలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా ఇవ్వలేదని, ఈహెచ్ఎస్ కింద ఏ ఆస్పత్రిలో కూడా వైద్యం అందడం లేదని, వెంటనే వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పారని, అంగన్వాడీ టీచర్లకు 18వేల ఉద్యోగ జీతం ఇస్తామని అమలు చేయలేదన్నారు. ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, టీచర్లు, నిరుద్యోగులు ఎవరీని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులపై పోరాటం చేస్తామని కాంగ్రెస్ అప్పట్లో చెప్పింది కానీ అదే తప్పులు అదే మోసం ఇప్పుడు చేస్తున్నారన్నారు. 2021 నుంచి 24వరకు ఫీజు రియంబర్స్మెంట్ బాకీలు చెల్లించలేదని, జీతాలు ఇవ్వక స్కూల్, కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, అడ్వకేట్లు, డాక్టర్లు, నిరుద్యోగ యువకులు ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు ఇందులో పని చేస్తున్నవారు అందరూ బీజేపీ పార్టీకి మద్దతు తెలుపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. న్యాయానికి ధర్మానికి ప్రజల మధ్య ఉండే వారి తరుపున పోరాడే పార్టీ బీజేపీకి ఓటువేద్దామని చెబుతున్నారని తెలిపారు. సమా వేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ పాల్గొన్నారు.

# శాసనమండలి ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో భాగంగా కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాన్ని ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శాసనమండలి పోలింగ్ ప్రక్రియపై బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 12535 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియో గానికి 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 19 మంది పిఓలు 19 మంది ఎపిఓలు, 38 మంది ఓపిఓలు, 16 మంది మైక్రో అబ్సర్వర్స్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ నెల 26న ఎన్నికల మెటీరియల్ పంపిణీకి, స్వీకరణకు నోడల్ అధికారులను నియ మించామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ 26, 27 తేదిల్లో సిబ్బందికి త్రాగునీరు, వైద్య శిభిరం, అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పక్కాగా, పకడ్బందీగా పోలింగ్ సామాగ్రి అందినదా, లేదా పరిశీలిన చేయాలని సంబందిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 26వ తేదిన మెటీరియల్ తీసుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్. ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రం నుండి పటిష్ఠ భద్రత, పోలీస్ ఎస్కార్ట్ తో నల్గొండ రిటర్నింగ్ అధికారి కార్యాల యానికి క్లోజ్ వాహనంలో తరలించ నున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బం దులు వస్తే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి అవినాష్, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొంటాం

### -రైతులు అధైర్య పడొద్దు
### -జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*గణపురం, మే 22, ప్రభాతవార్త*



రైతులు అధైర్య పడొద్దు తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం గణపురం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ముందస్తుగానే కురిసే అవకాశం ఉన్నందున సత్వరమే కోతలు ప్రారంభించి ధాన్యం విక్రయాలు చేయాలని ఆయన రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ చేసి కేటాయించిన మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 35 శాతం ధాన్యం కొనుగోలు చేశామని జూన్ 15 నాటికి మొత్తం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. తేమశాతం రాక పోవడం వల్ల బియ్యం తక్కువ వస్తాయని, విక్రయాల్లో నాణ్యత, తేమ శాతాన్ని పాటించాలని అన్ని కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. రైతులు ఏదేని సమస్య ఉన్నా నేరుగా తనకు కానీ, అదనపు కలెక్టర్ కు కానీ ఫోన్ ద్వారా తెలియజేయవచ్చునని అన్నారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరిస్తున్నానని, ఏ క్షణంలో ఫోన్ చేసినా తను స్పందిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యను ఎస్ఎంఎస్ కానీ వాట్సప్ లో కానీ పోస్ట్ చేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు కాపాడు కోవడానికి ముందస్తు సాగుపై రైతులకు అవగాహన కల్పి స్తామని పేర్కొన్నారు. అనంతరం ధర్మారావుపేట శివారు గ్రామమైన నగరం పల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పొలాలను కలెక్టర్ పరిశీలించారు. 17 శాతం తేమ వస్తే తక్షణం కొనుగోలు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, జిల్లా సహకార అధికారి శైలజ, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, రైతులుపాల్గొన్నారు.

వరంగల్ వార్త

# లోక్సభ ఎన్నికల ఫలితాల తర్వాత...!

### -స్థానిక అభ్యర్థుల ఖరారు?
### -నిరీక్షిస్తున్న అశావాహులు

*పరకాల- ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో గతంలోనే లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థులు విజయానికి పాలుపడిన వారికే ప్రాధాన్యత ఇస్తామని ప్రధాన పార్టీలు ప్రకటించాయి. ఎన్నికల పలితాల అనంతరం తమ పరిధిలోని కోట్ల గణాంకాల ద్వారా తమ గుణ గణాలు తేటతెల్లమవుతాయని గ్రామీణ ప్రాంత నాయకులు నిరీక్షిస్తున్నారు. ఏఏ గ్రామంలో ఏ పార్టీ అభ్యర్థికి ఎకునకవ మెజార్టీని సమకూర్చాలనే విషయంపై ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల గెలుపు ఓటమిల నేపథనయంలో తమ భవితవ్యం ఆధారపడి ఉందని వారు భావిస్తున్నారు. ఈ క్రమంలో మూడు ప్రధాన పార్టీలకు చెందిన గ్రామీణ స్థాయి నాయకులు ముంద స్తుగానే తాము ఆశిస్తున్న పదవి కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. తొలుత గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. అలా వరుసగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగనున్నాయి. అనంతరం పరకాల పురపాలక సంఘం పరిధిలో ఒక్కొక్క పార్టీలో ఒక్కో రకమైన వర్గాలు కొనసాగడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి చేరికలపర్వం కొనసాగింది. ఈ నేపథ్యంలో సంవత్స రాలుగా తమ పార్టీలో పనిచేస్తున్న వారికి ఆయా పార్టీల అది నాయకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మదన పడుతున్నారు. కాగా లోక్సభ ఎన్నికల కంటే కూడా స్థానిక సంస్థల ఎన్నికలు రసవసత్తరంగా మారే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేసకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఆయా పార్టీల ఆది నాయకులు ఈ విషయాన్ని ప్రధానంగా పరిగణింలోకి తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని చెబుతున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీని గెలిపించాలి

### - మాజీ మంత్రి దయాకర్రావు

*పాలకుర్తి, మే 22 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంను బుధవారం నిర్వహించగా సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత మాటలు వినే ఇప్పటికే ప్రజలు మోసపోయారు కానీ రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అందరూ గ్రాడ్యుయేట్స్ కూడా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు ఒక బ్లాక్మెయిలర్కు ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని ఆను ఒక ప్రశ్నించే గొంతుక అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేశ్శాడని, కానీ నేడు అదేసోషల్ మీడియా వేదికగా తాను చేసినటువంటి అక్రమలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నామని, ఇలాంటి వ్యక్తులకు బుద్ధిచెప్పాల్సిన అవసరం ప్రతీ ఒక గ్రాడ్యుయేట్మీద ఉందన్నారు. సమావేశంలో ఎన్నికల ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మదార్, మడలపార్టీ అధ్యక్షుడు నవీన్కుమార్, పట్టణ అధనయక్షుడు కడుదుల కరుణాకర్రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పాల్గొన్నారు.

# 24న ప్రెస్క్లబ్లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ఈ నెల 24న ఇంటలెక్చువల్ ఫోరం-ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వరనయంలో రాజ్యంగ పరిరక్షణ సదస్సు ఉదయం 10 గంటల నుండి మధ్యాహన్నం 2గంటల వరకు జరుగుతుందని ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హానుమకొండ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్రెడినడ, రాజ్యాంగ పరిరక్షణలో ప్రజాప్రతినిధుల పాత్ర అనే అంశంపై సామాజిక విశ్లేషకులు బొజ్జా బిక్షమయ్య ప్రధాన వక్తగా విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రొఫేసర్ కోదండరాం, ప్రొఫేసర్ కే.వెంకట్నారాయణ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రుపాషా, తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.మహమ్మద్ రియాజ్, సామాజిక ఉద్యమకారిణి ప్రీతి దయాల్, హాజరువుతున్నట్లు ఫోరం కన్నీర్ ప్రొఫేసర్ ఎం ఎర్రగట్టు స్వామి, కో కన్వీనర్ ప్రొఫేసర్ జీ.వీరన్ననాయక్ ఒక ప్రకటణలో పేర్కొన్నారు. కావున విద్యార్థులు, యువకులు, మేదావులు, ప్రజా సంఘాల నాయకులు గ్రాడ్యూయేట్స్ అందరు సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జనగామ వార్త



# సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం



డీఐఈవో ఆంజనేయరాజు

జనగామ టౌన్, మే 22 ప్రభాతవార్త : ఈనెల 24వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం లాంటివని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆంజనేయరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సదరు శాఖ అధికారి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీనుంచి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 2384 మంది హాజరవుతుండగా జనరల్ 1879మంది, ఒకేషనల్ కోర్సు క్రింద 505మంది ఉన్నట్లు తెలియచేశారు. వీరికి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 1606మంది హాజరవుతుండగా జనరల్ 1230మంది విద్యార్థులు, వృత్తివిద్య కోర్సుల కింద 376మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 11కేంద్రాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో ఆరు పరీక్షా కేంద్రాలు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో మూడు పరీక్షా కేంద్రాలు, ప్రైవేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే ప్రాక్టికల్ జూన్ 4వ తేదీనుంచి 8వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 11మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 11మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇద్దరు అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఒక కస్టోడియన్, ఒక ఫ్లయింగ్‌స్క్వాడ్ టీం, మరొకటి సిట్టింగ్ స్క్వాడ్ టీం ను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో సెల్‌ఫోన్స్, ఎలక్ట్రికల్ గాడ్జెట్స్‌కు అనుమతి లేదన్నారు. సీసీకెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు నిర్వహణ సమయంలో వైద్యశిబిరం ఏర్పాటుతోపాటు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎంవీ భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



జనగామ టౌన్, మే 22 ప్రభాతవార్త : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో బుధవారం ఎంవీ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కె.దయానందరాణి, సూపరింటెండెంట్ టి.వేదమని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా బీఆర్ఎస్‌పార్టీ

రూ.2లక్షల చెక్కును అందచేసిన మాజీమంత్రి



పాలకుర్తి, మే 22 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలోని దర్దెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు గిరగాని యాకయ్య ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి పార్టీ సభ్యత్వం ద్వారా ప్రత్యేక చొరవతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ సభ్యత్వం ద్వారా రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లోపెట్టి చూసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్,పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జిల్లాగా మారుస్తున్నందుకు కృతజ్ఞతలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాకు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని నిర్ణయించుకున్న రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి గౌడ జనహక్కులపోరాట సమితి(మోకు దెబ్బ) జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సట్ల బాలరాజ్‌గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు నామాల రాజుగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల జనాలకు ప్రతినిధిగా పోరాటం చేసి గోల్కొండ నవాబును ఎదురించిన ధీరుడని పేర్కొన్నారు. జిల్లాకు పోరాట యోధుని పేరు పెట్టేందుకు అహర్నిశలు కృషిచేసిన పాపన్న గౌడ్ వారసులుగా కొనసాగుతున్న మంత్రి ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్‌తోపాటు పలువురు గౌడ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



వరంగల్ క్రైమ్, మే 22, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమీషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి.పి.ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్ర వాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 261కి పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73కాగా కాజీపేట 88,వరంగల్ 100 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపడుతున్నామని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని ఎవరైనా వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అట్టి వాహనాలను 3నెలలు లైసెన్సు రద్దు చేసి ఆ వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తమ మెకానిక్‌లు కూడా ఎట్టి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్‌లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్, హనుమకొండ,వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్, షుకూర్, నాగబాబు, ట్రాఫిక్ ఎస్సైలు పూర్ణచంద్రారెడ్డి, యుగంధర్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దులపల్లి చెక్ డ్యామ్‌లలో పూడిక తీత పనులు

**భూగర్భ జలాల పెంపుదలకు అడవులలో కందకాలు -అన్నదాతలకు ప్రయోజనకరంగా పంట కాల్వలు**



కామేపల్లి, మే 22 ప్రభాతవార్త: కామేపల్లి మండలం మద్దులపల్లి పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 4 చెక్ డ్యాంలలో పూడికతీత పనులు చురుకుగా సాగుతున్నాయి.భూగర్భజలాల పెంపుదల కొరకు చెక్ డ్యాంలలో, అడవులలో కందకాలు తీస్తున్నారు.వ్యవసాయ సాగుకు రైతులకు ప్రయోజనకరంగా పంట కాల్వలను కూడా కూలీలు ఏర్పాటు చేస్తున్నారు.ఆయా పనులలో సుమారు 406మంది కూలీలు పాల్గొంటున్నారు.చేసిన పని ఆధారంగా కొలతలు ప్రకారం వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనాలు చెల్లిస్తున్నారు. కూలీలు శ్రమించి రోజుకి రూ.272 తగ్గకుండా వేతనం పొందుతున్నారు.ఆయా పనులను ఏపీడీ వెంకటపతి రాజు, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పడిగ ముత్తిలింగం, మేట్ కోట రాంబాబులు బాధ్యతయుతంగా సమర్థవంతంగా పనిచేస్తూ నిబంధనల మేరకు అడిగిన ప్రతి కూలీకి పని కల్పిస్తూ ఉపాధి కల్పించి ఆదుకుంటున్నారు. పని ప్రదేశంలోనే వారికి అవసరమైన త్రాగునీరు,





వైద్యం,ఎండ నుండి రక్షణకు టెంట్లు, ఓఆర్ఎస్ వంటి సదుపాయాలను కల్పిస్తున్నారు.దీంతో పనుల్లో పాల్గొనేందుకు కూలీలు సైతం ఆసక్తిని కనపరుస్తున్నారు.పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించి పేదరికం నిర్మూలించి వలసలను తరిమేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తిలింగం కోరారు.

# పరమేశ్వర సీడ్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

## -రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త

నర్సంపేటలోని పరమేశ్వరసీడ్స్, తదితర షాపుల్లో బ్లాక్ చేసి అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్ముతున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి వీర్ల పైడి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణంలో గల పరమేశ్వర సీడ్స్ యజమాని పతినత విత్తనాలను బ్లాక్ చేసి కృత్రిమ కొరతను సృష్టించి



బీటీటూయూఎస్7067 గల పత్తిగింజలకు రేటు 864 ఉండగా రూ. 1300 రూపాయలకు అలాగే నాథ్ కంపెనీ సాకేత్ 2500 రూపాయలుఎ ఉండగా రూ. 3200, ఒక ప్యాకెట్ చొప్పున బ్లాక్‌లో పత్తి గింజలను అమ్మడం జరుగుతుంది. కావున వెంటనే బ్లాక్‌లో అమ్ముతున్న పరమేశ్వరసీడ్స్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బొర్రా ఆనంద్, నాయకులు ఈరెల్లి రామచందర్, భూమ అశోక్, బర్ల గౌరయ్య, పిండి బాలకొమురు, అజీనమర శివరాం, పూల్‌సింగ్, శివరాత్రికుమారస్వామి, ఎలకంటి కుమారస్వామి, బోనగిరి సారయ్య, అందె లక్ష్మీనారాయణ, బక్కతట్ల శోభ, బాషబోయిన అనిత, జునుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

నల్లబెల్లి, మే 22, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను తన సమస్యలుగా అనునిత్యం పోరాట ప్రతిమ గల ప్రశ్నించే గొంతుక వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అని ఇలాంటి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడే తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుదవారం ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రాజేష్‌ను ఎమ్మెల్సీ ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు ఉద్యోగస్తులను, తదితర ఉద్యోగస్తులతో పాటు పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. వీరి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ బైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తమసురేష్, పార్టీ మంల ఉపాధ్యక్షుడు పెద్దల కొమరారెడ్డి, కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, నాయకులు మామిండ్ల కొమురెల్లి, బొట్ల సునిల్, రాపర్తి మల్లన్న, దీకొండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులు పరిశీలన

చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు బుధవారం సందర్శించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా గ్రామాల్లోని పాఠశాలలో కనీస వసతులు, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడం వంటివి చేపట్టారు. ఇందులో భాగంగానే స్థానిక జల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల ఎంపిడివో గోవిందరావు సందర్శించారు. పనులు ఎలా జరుగుతున్నాయో స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో మొదలయ్యే నాటికి మరమ్మత్తు, అభివృద్ధి పనులు పూర్తి కావాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఇందుకోసం సంబంధిత పాఠశాల హెచ్‌ఎంలు కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరిండెంట్ దయాకర్, పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం మాధురి, వీవో కోమల, సిఆర్‌పి సంపత్, యాదగిరిలు పాల్గొన్నారు.



## చిన్నపిల్లల టీకాలు వందశాతం పూర్తి చేయాలి

దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త



వంద శాతం చిన్నపిల్లల టీకాలను పూర్తి చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం బుదవారం ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి రెండు సంవత్సరాల వరకు చిన్న పిల్లల టీకాలు వేయాలన్నారు. ఈ టీకాలు చిన్నపిల్లలకు వేయిస్తే 8 ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షించుకోవచ్చన్నారు. అనంతరం వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. సిబ్బంది పూర్తి స్థాయిలో చిన్నపిల్లల ఇంటికి వెళ్లి టీకాలు వేసేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎంలు సరస్వతి, ఆశాలు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, మే 22, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో బుదవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి మోర్తాల రాజు, మాజీ సర్పంచ్‌లు, పాశంపోశాలు, రవీందర్‌నాయక్, గుండెకారి రంగారావు, శోభన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త



జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికరణ్ అన్నారు. పట్టణంలో బుదవారం అటవీక్షేత్ర కార్యాలయం ఆవరణంలో స్థానిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని మే 22 సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిపైన జీవరాశుల మనుగడకు జీవవైవిద్యం తప్పనిసరిగా అవసరం అని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాల వలన అనేక జీవవైవిద్యం తప్పనిసరి అవసరం అని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాల వలన అనేక జీవ రాశులు తమ మనుగడను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీవ విఐద్య రక్షణే జీవ రక్షణ అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, కన్స్యూమర్ ఫోరం విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగంగౌడ్, సోషల్‌మీడియా వాలంటర్లు మొగిళిచర్ల రాముసేవక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు చంద్రమౌళి, నార్య, బేస్ క్యాంపు నాగరాజు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో బోరు నిర్మాణం

నర్సంపేట, మే 22, ప్రభాతవార్త



మండలంలోని గుంటూరుపల్లి గ్రామపంచాయతీ పరిధి బీమ్లాతండాలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నూతన బోరుబావిని నిర్మించినట్లు మాజీ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండారుపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు బట్టు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుగులోతు ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి భరత్, తండావాసులు సుక్య, గుగులోతు భద్రు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

చెన్నారావుపేట, మే 22, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ నాయకులు బుదవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న గెలుపు కోసం వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలో వారు పట్టభద్రులకు అవగాహన కల్పించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, ముత్యం రాజు తదితరులు ఉన్నారు.

# 26న లారీ అసోసియేషన్ ఎన్నికలు

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 392 మంది**

**బ్యాలట్ పద్ధతిలో ఎన్నిక**

**ఎన్నికల బరిలో పలువురు**




*భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త*

భూపాలపల్లి ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఈనెల 26న ఎన్నికలు జరగనున్నాయి. బ్యాలట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో 392 మంది లారీ యజమానులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో భాగంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, కోశ్యాధికారి పోస్టులకు ఈ ఎన్నిక జరగనుండగా ఇప్పటి వరకు అనేక మంది తమ నామినేషన్ దాఖలు చేశారు. కాగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధ్యక్ష పదవి బరిలో మేకల చంద్రయ్య, కంకనాల రవీందర్‌రెడ్డి, పులి వేణు, ఉపాధ్యక్ష పదవి బరిలో బోగిని రవి, కొటం సురేందర్, బాస్కారి రాజు, ప్రధాన కార్యదర్శి రేసులో దోర్నాల రాజేందర్, ఎండి అన్వర్ పాష, జనగం శ్రీనివాస్, బొంతల రాజు, సహాయ కార్యదర్శి కోసం మేకల శ్రావన్, సిహెచ్ రవి, ఎనగంటి రమేష్, లింగమూర్తి, కోశాధికారి పదవి కోసం చిత్తారి రాజేష్, బేతు రమేష్, తక్కళ్లపల్లి తిరుపతి ఉన్నారు. ఎన్నికలను ఈనెల 26న ఉదయం 7 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు నిర్వహించుటకు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే మేకల దశరథం, పుట్ట సంపత్, అన్న అశోక్, ముదస్తు మదునయ్య, బోయిని రాజబాబు ఆద్వర్యంలో ఎన్నికల కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఈ ఎన్నికల్లో ప్రతి సభ్యుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిటీ కోరుతున్నది.

## జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## నేడు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంకు తన్నీరు

*భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త*

ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీష్‌రావు రానున్నారు. ఖమ్మం, నల్గోండ, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఏనుగుల రాఖేష్‌రెడ్డి పోటీ చేస్తుండగా ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుతో పాటు భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి తదితరులు హాజరు అవుతున్నందున బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్ కోరారు.

## జనజీవనంలోకి జింక

**-వెంబడించిన కుక్కలు**

**-కాపాడిన హమాలీ కార్మికులు**

*మల్హార్‌రావు, మే 22, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు ఫారెస్ట్ రేంజ్‌లో గల అడవి ప్రాంతంలోని జింక బుధవారం వల్లెంకుంట గ్రామ శివారులలో గల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కుక్కలు వెంబడిస్తుంటే గమనించిన హమాలి కార్మికులు వెంటనే స్పందించి కుక్కల నుండి జింకను రక్షించారు. ఇట్టి విషయాన్ని కొయ్యూరు రేంజ్ అధికారి కిరణ్ కుమార్ కు సమాచారం అందివ్వగా సిబ్బందితో అక్కడికి చేరుకున్న రేంజ్ అధికారి గాయపడిన జింకకు చికిత్స అందించి అడవిలో వదిలేశారు. మూగ జీవి ప్రాణాలు కాపాడిన హమాలీ కార్మికులను అధికారులు మరియు ప్రజలు అభినందించారు.

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తే సహించేది లేదు

**-రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తాం**

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*గణపురం, మే 22, ప్రభాతవార్త*



ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తే సహించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలోని 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం సబ్‌స్టేషన్ లో ఉన్న లాక్ బుక్స్ ను తనిఖీ చేసి, ఆపరేటర్లుకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...విద్యుత్ సరఫరాపై కొంతమంది సోషల్ మీడియాలో



అసత్య ప్రచా రాలు చేస్తున్నారని అవి సరికాదని అన్నారు. కరెంటు కోతలు ఎక్కడా లేవని, గత ప్రభుత్వ హాయంలో విద్యుత్ సంస్థలు నాశనం అయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తే ఊరుకునేది లేదన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా కు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడుదినేని అశోక్, కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగండి కృష్ణ మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్, లైన్ మెన్ శ్రీనివాస్, దూడపాక దుర్గయ్య, మండ అశోక్, మార్క కుమార్, దగడు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ వర్ధంతి

*భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త*



సింగరేణి కార్మిక ఉద్యమ నేత పరస సత్యనారాయణ వర్ధంతి వేడుకలు పట్టణంలోని శ్రామిక భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సీఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ ఆకుదారి రమేష్ ఆద్వర్యంలో నిర్వహించగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శిలుముల రవికుమార్ అద్యక్షత వహించగా రామయ్య, రజని, ఉష, మల్లక్క, రాజమ్మ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం, పేద ప్రజలకు పట్టాలు ఇప్పించటం కోసం సత్యనారాయణ పోరాటం చేసి సాధించటం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుడు చాంద్ పాషా

**-కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**

*గణపురం, మే 22, ప్రభాతవార్త*

అకాల మరణం పొందిన తెలంగాణ ఉద్యమాకారుడు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్యెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉద్యమకారుడైన చాంద్ పాషా కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్యెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మి నరసింహ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, తిరుపతి, శనిగరపు రాజేందర్, సీనియర్ నాయకులు జనయ్యన యూత్ నాయకులు గాజర్ల చింటూగౌడ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధారం ముదిరాజ్ కుల పెద్ద మనిషిగా మల్లవేని సారంగం

*గణపురం, మే 22, ప్రభాతవార్త*



మండలంలోని బుద్దారం ముదిరాజ్ కుల పెద్ద మనిషిగా మల్లవేని సారంగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బుధవారం ముదిరాజ్ సోదరులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నిక నిర్వహించగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్లవేని రవి, ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మాల రమేష్, మండల యూత్ అధ్యక్షులు మలవేణి రజినీకాంత్, కుల సభ్యులుగా పూలు నరసయ్య, భద్రయ్య, రమేష్, ఈర్ల రఘుపతి, రాజ్ కుమార్, బర్ల సంపత్, బండి మొగిలి, పిట్టల భాస్కర్, గణేష్, కోడిమల రాకేష్, దాసరి నరసయ్య, కుమార్, పెద్ద రవి భద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచన చేసి నాకు అవకాశం కల్పించాలి

*భూపాలపల్లి, మే22, ప్రభాతవార్త*



పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రులు ఒక సారి ఆలోచించి నాకు అవకాశం కల్పించాలని ఎంఎల్‌సి ఇండిపెండెంట్ అభ్యర్థి గుగులోత్ సంతోష్‌నాయక్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టులో బార్ అసోసియేషన్ నాయకులను కలసి ఈనెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నో సంవత్సరాల నుంచి చాలా మంది పట్టభద్రులు చదివి ఉన్నప్పటికి ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్‌సిగా అవకాశం కల్పిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సేవాలాల్ సేన జిల్లా అద్యక్షులు భూక్య సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి రఘురాం నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలునాయక్, కొర్ర సుకుమార్‌నాయక్ పాల్గోన్నారు.

# గిరిజన ఉద్యోగులపై వివక్ష చూపుతున్న డిఈవోను సస్పెండ్ చేయాలి

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**



మహబూబాబాద్,మే22,ప్రభాతవార్త

గిరిజన ఉద్యోగులపై జాతి వివక్ష చూపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఈమేరకు ప్రాంతీయ సంచాలకులు, వరంగల్ ఆర్జేడి సత్యనారాయణకు, జిల్లా కలెక్టరకు సంబందిత వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అని జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నందున డిఈవో నిమ్నజాతికి చెందిన గిరిజన ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతూ దురుసుగా ప్రవర్తిస్తూ గిరిజన మహిళ అయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని పార్వతిని విదుల నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విచారణ చేపట్టి డిఈవోపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని పార్వతిని వెంటనే విదుల్లోకి తీసుకోవాలన్నారు. లేనియెడల అన్నిసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ, పట్టన అధ్యక్షుడు హాతిరాంనాయక్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బయ్యారం,మే22,ప్రభాతవార్త



మండలంలో మంగళవారం చెరువులో పడి మృతిచెందిన జినక గౌతమ్ అనే విద్యార్థి మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ బుధవారం సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, నాయకులు నీలారపు సంపత్, రేఖ యాకయ్య, ఉదయ్, నవీన్, గోపి, లెనిన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కౌంటిగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

సాధారణ లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు బందోబస్తుపై కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్దంగా ఉండాలన్నారు. వరంగల్ ఎస్సీ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగనున్న దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. మీడియా సెంటర్‌కు ప్రత్యేక హాల్ వసతులు, టెలిఫోన్ ఎల్ఈడీ స్క్రీన్ ఇంటర్నెట్ ఏర్పాట్లు చేయాలన్నారు. రవాణా కోసం డైరి కేసులు ఏర్పాటు చేసుకోవడం ప్రవేశద్వారం మళ్లిపు కోసం భోజన, టాయిలెట్స్ సక్రమంగా ఏర్పాట్లు ప్రత్యేక కార్యచరణ సిద్దం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్, డిపిఆర్వో అయూబ్ అలీ, భగీరత ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామ్‌కుమార్‌రెడ్డి, పర్యవేక్షకులు విశ్వనారాయణ, చంద్రశేఖర్, ఆర్‌అండ్‌బి ఏఈ శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్లలో గ్రాడ్యుయేట్స్ చూపు బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి వైపా?

**-సాధారణ రైతు కుటుంబం నుండి ఎదిగిన తీరు**

**-బిట్స్‌పిలానీలో విద్యను అభ్యసించడం**

**-ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన తీరు**

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఎలక్షన్లలో గ్రాడ్యుయేట్స్ చూపు ఏనుగుల రాకేష్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి బిట్స్ పిలానీలో ఉన్నత విద్యను అభ్యసించి ఇండస్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ప్రతి మహాశివరాత్రి రోజు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను నగరానికి అందిస్తూ నగరంలోని అనేక సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రతి సమస్యపై అవగాహనతో ఎదిగిన తీరును పట్టభద్రులు గమనిస్తూ వచ్చారు. యువకుడు సమాజసేవ చేసే దృక్పథం గల ఒక ప్రశ్నించే గొంతుకగా ఎదిగి నిరుద్యోగ పక్షాన మాట్లాడే గొంతుకగా ఉంటారని గ్రాడ్యుయేట్స్ సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే గనుక జరిగితే వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో రాకేష్‌రెడినడకి విజయవకాశాలు మెండుగా ఉన్నట్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీఆర్‌డిఓ నాగపద్మజ

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లిలోని వరి దాన్యం కొలుగోలు కేంద్రాన్ని డిఆర్‌డిఓ నాగపద్మజ సందర్శించారు.అకాల వర్షాలు పడుతున్నందున రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన దాన్నాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు,డిపిఎమ్ ప్రకాశ్, సీసీ రాజు,ఏపిఎమ్ రామాదేవి పాల్గొన్నారు.

# కేయూ ఇన్‌చార్జి వీసీని కలిసిన ఆకుట్

**-ఎఆర్ అశోక్‌బాబును తొలగించాలని డిమాండ్**

ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :



కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణను సెక్రటేరియట్ హైదరాబాద్‌లో అసోసియేన్ ఆఫ్ కాకతీయ యూనివర్శిటీ టీచర్స్ బాధ్యులు బుధవారం కలిసి అభినందించారు. ఈసందర్భంగా వాకటి కరుణ కేయూలో ఉన్న సమస్యల గురించి ఆకుట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మంచి అకాడమీశియన్ కేయూకు వీసీగా రాకపోవడం వల్లనే కేయూలో అనేక సమస్యలు తలెత్తాయని, ముఖ్యంగా కేయూ భూములను కబ్జా చేసిన వారిని అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పెట్టుకుని రిటైర్ అయిన రిజిస్ట్రార్‌ను యూనివర్శిటీ చట్టానికి విరుద్దంగా నియామకం చేసుకొని మాజీ వీసీ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, విజిలెన్స్ విచారణకు ఆదేశించాక వీసీ లాడ్జి నుంచి ఫైళ్లు మాయం చేశారని వాకాటి కరుణతో వివరించినట్లు తెలిపారు. విజిలెన్స్ విచారణలో ఉన్న అంశాలపై కొందరు టీచర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు మిగతా కొందరు టీచర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇటీవల అక్రమంగా నియమించిన పాలన పదవులను, టీచర్ల బదిలీలను రద్దు చేయాలని, మంచి అకాడమిక్ వాతావరణం కేయూలో నెలకొల్పడానికి ఆకుట్ సహకరిస్తుందని చెప్పామన్నారు. ల్యాండ్ కమిటీ నుంచ తొలగింపబడి భూకబ్జా దారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబును ఆ స్థానం నుంచి తొలగించాలని తెలిపామన్నారు. అకాడమిక్ విషయంలో ఉన్న సమస్యలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నానని, ఈ సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలోఆకుట్ ద్వారా తెలియచేస్తే అన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఇన్‌చార్జి వీసీ వాకటి కరుణను కలిసిన వారిలో ఆకుట్ అధ్యక్షులు ప్రొ.టి.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డా.మామిడాల ఇస్తారి, ఉపాధ్యక్షులు ప్రొ.జి.బ్రహ్మేశ్వరి, జాయింట్ సెక్రటరీ డా.కే.కిశోర్‌కుమార్, ఈసీ మెంబర్లు డా.డి.ఎన్.సుదర్శన్ పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుడు మల్లన్నను గెలిపించండి

**-ఆచార్య కూరపాటి వెంకటనారాయణ**

ఎడ్యుకేషన్ కేయూ, మే 22 ప్రభాతవార్త :

నిరుద్యోగిత, నీళ్ల, నియామకాలు, నిధులు అనే నినాదాలతో మారుమోగిన తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని పదిసంవత్సరాలపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దోపిడీ చేసిన బీఆర్ఎస్‌పార్టీని రాజకీయంగా బొంద పెట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ సామాజిక ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్‌నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కేయూ దూరవిద్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆచార్య కూరపాటి వెంకటనారాయణ హాజరై మాట్లాడుతూ ఉన్నత విద్యారంగాన్ని సర్వనాశనం చేసి కార్పోరేట్లకు పెద్దపీట వేసి ప్రజలకు నాణ్యమైన విద్య అందకుండా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, అందుకోసం ప్రశ్నించే సామాజిక ఉద్యమ గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి సామాజిక స్పృహను చాటాలని కోరారు. అనంతరం పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడారు. సమావేశంలో పాస్‌జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా నాయకులు బిక్కునాయక్, డా.మంద వీరస్వామి, డా.వంగల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**-పట్టణ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య**

మహబూబాబాద్,22,ప్రభాతవార్త



ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అద్యక్షుడు ఘనపురపు అంజయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌ల ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎస్సి,ఎస్టి,బిసిసెల్, మహిళా విభాగం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు

మహబూబాబాద్,మే22,ప్రభాతవార్త

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు బుధవారం హెల్త్‌చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ విజయ్‌కుమార్, డిపో మేనేజర్ శివప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ మేరకు డాక్టర్ నర్మద ఆధ్వర్యంలో ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్‌లు, కండాక్టర్‌లు, మెకానిక్‌లు, కార్యాలయ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మాత్రలు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్య రిపోర్టులను పరిశీలించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వొబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్ సుమలత, ఆశ కోమలత, కృష్ణంరాజు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నను గెలిపించండి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు,మే 22,ప్రభాతవార్త వరంగల్ ఖమ్మం,నల్గొండ పట్టబుద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టభద్రులను కోరారు.ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రలోని స్థానిక యతిరాజారావు పార్క్‌లో వాకర్స్ తో తీన్నార్ మల్లన్నకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు సోమరాజు శేఖర్ నాయకులు పెదగాని సోమయ్య కౌన్సిలర్ భూసాని రాము భాస్కర్ రెడ్డి,నాగిరెడ్డి అల్వాల సోమయ్య, సోమిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఎర్రబెల్లికి లేదు

తొర్రూరు,మే 22,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిందని,రైతు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందన్నారు.త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డిపై ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలపను ఖండిస్తున్నామన్నారు.ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మీడియా ముసుగులో బ్లాక్ మెయిలింగ్ దందాలకు పాల్పడి అడ్డగోలుగా సంపాదిస్తున్నాడని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.మల్లన్నపై కేసీఆర్ కేసులు



పెట్టి భయబ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,కిషన్ యాదవ్,బిజ్జాల వరప్రసాద్,ఎర్ర మల్లారెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళలకు జీవంపోస్తున్న కళాబృరం



ఇనుగుర్తి,మే 22, ప్రభాతవార్త

అంతరించిపోతున్న కళలకు దక్కాని కళాబృందం జీవం పోస్తు పురాణ కథలను నాటకాల ద్వార ప్రజలకు ప్రదర్శనలు ఇస్తుంది. బుధవారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో హరిజనుల ఆద్వర్యంలో దక్కాని కళాబృందంచే గత మూడు రోజులుగా ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రదర్శింపబడుతున్న ఆది జాంజాంబవంతుని పుట్టుక,జాంబవ పురాణం, ఆదిశక్తి జననం,త్రిమూర్తుల జననం,భూమి మీద కులగోత్రాల పుట్టుకను వివరిస్తు ప్రదర్శంచిన ప్రధర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి.కాగ బుధవారం సత్య కామదేవ పురణాం,మాల చెన్నయ్య జననం కథను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కర్నే గోపాల్,కర్నే వెంకటరాజు,జడల ఎల్లయ్యతోపాటు గ్రామ హరిజన పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బోడేపూడి ఆర్ధిక సాయం

కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉప్పరి నాగభూషి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్‌రావు బుధవారం పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు.దశదినకర్మకు ఆర్ధిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాగభూషి పేదరికంలో ఉన్న విలువలకు కట్టుబడి జీవించాడని అన్నారు.ఆయన కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, ఆడేపు బిక్షపతి, కృష్ణారావు పాల్గొన్నారు.



## లోతైనా దుక్కులతో రైతులకు మేలు : ఏఈఓ



నెల్లికుదురు,మే 22, ప్రభాతవార్త

రైతులు ప్రస్తుత సీజన్లో కురుసిన వర్షానికి తమతమ వ్యవసాయ క్షేత్రాల్లో లోతైనా దుక్కులు చేసుకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని నెల్లికుదురు సెక్టార్ ఏఈఓ వల్లంల ప్రవీణ్ రైతులకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాక్టర్లతో దున్నుతున్న వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ...రైతులు లోతైనా దుక్కులు దున్నుకోవడం వలన పిచ్చిమొక్కలు,కలుపు మొక్కలు నశించిపోతాయని,లోతుగా దుక్కి చేసుకోవడంతో సాలులోని మట్టి కిందికిమీదికి వచ్చి భూమి సారవంతమౌతుందని తద్వార రైతులు వేసుకున్న పంటలు ఏగువపెరిగి పంటదిగుబడి పెరగటంతో రైతులు ఆర్థికంగా ఎదుగుతారని,లోతుగా దుక్కిని చేసుకోకపోవడంతో కలిగే నష్టాలను వివరిస్తూ పలు సూచనలు,సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో రైతులు పులి సాంబయ్య,ఆకుల రమేష్,సలుగు యాదగిరి,కడారి కిష్టమూర్తి,సలుగు వెంకన్న,ఆకుల యాకన్న,నిమ్మకాయల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

మోత్కూర్ ప్రభాతవార్త:

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన గెలుపు కొరకు బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గం పర్యవేక్షకులు టి.రవితో కలిసి పట్టభద్రులు ఇంటింటికి తిరుగుతూ మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకి పట్టభద్ర ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందలు సురేష్, కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గనగని నరసింహా, బయ్యని రాజు, గ్రంధాలయ కమిటీ చైర్మన్ కోమటి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మున్సిపాలిటీ కన్వీనర్ శేఖరాచారి, యూత్ కాంగ్రెసన మండల నాయకులు సుంకిశాల అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం నరేందర్ రెడ్డి, శ్రీను, నర్సింహా, హనీఫ్ పాల్గొన్నారు.

## ఆనకట్టకు పొంచిఉన్న ప్రమాధం



చిన్నగూడూరు,మే 22,ప్రభాతవార్త

మండలంలోని ఆకేరువాగుపై నిర్మించబడిన ఆనట్టకకు ప్రమాధం పొంచి ఉంది. ఆనకట్ట పిల్లర్లలో 11వ పిల్లర్ కింద బెడ్ నుండి కిందకు మట్టి కోతకు గురై పిల్లర్ కింద బుంగ పడి మట్టి కొట్టుకపోవడంతో ప్రమాధస్థితిలో పడింది. గత సంవత్సరం వచ్చిన భారీ వర్షాలకు ఆకేరు పొంగి ప్రవహించింది. ఆ సమయంలో వరద అధికంగా రావడంతో పిల్లర్ కిందిబాగం కొతకు గురైంది. దీంతో తక్షణమే ఆర్అండ్‌బి అధికారులు ప్రమాధాన్ని గుర్తించి కోతకు గురైన పిల్లర్‌బెడ్‌కు మరామత్తు చేయకపోతే ఆనకట్ట కుంగిపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ ఆనకట్ట 1991లో ఆకేరువాగుపై నాటి రోడ్లుభవనాల శాక మంత్రి పురుషోత్తమరావు చేత శంకుస్థాపన చేయబడింది. త్వరలో వర్షాకాల సీజన్ రానుండడంతో తక్షణమే ఆకేరువాగులో నీరు చేరకముందే మరామత్తులు చేపట్టి పొంచిఉన్న ప్రమాధాన్ని అరికట్టి ఆనకట్టను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



నెల్లికుదురు, మే 22, ప్రభాతవార్త

ఇటీవల ఆకాల మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన కిసాన్‌మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ కుటుంబాన్ని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్నతోపాటు పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు బుధవారం పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలుపడంతో పాటు రూ.10వేలు ఆర్ధిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకన్న, మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,వెన్నం క్రాంతిరెడ్డి,పులి నర్సయ్య, సలుగు హన్మంతు,ఓబిసి మండల అధ్యక్షులు ఆకుల సర్సయ్య, గ్రామశాక ఉపాధ్యక్షులు ఆకుల కోమురెల్లీ,పాము వెంకన్న, గుండెబోయిన మల్లయ్య,చంద్రునాయక్,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట,మే 22, ప్రభాతవార్త

రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విస్తరణ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...60%సబ్సిడిపై మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రంలో జీలుగ విత్తనాలు క్వింటాకు రూ.3720,జీలుగ విత్తనాలు 30కిలోలు రూ.1116,జనుము విత్తనాలు క్వింటాకు రూ.3620,ప్రత్యేకంగా జనుము విత్తనాలు 40కేజీల సంచులు ఉన్నాయని రూ.1448 చెల్లించి రైతులు పట్టాపాసు పుస్తకం జీరాక్సుతోపాటు అదార్‌కార్డు జీరాక్సు అందచేసి పొందవచ్చునని తెలిపారు.

# ఎమ్మెల్సీ ప్రాధాన్యత ఓటుపై అవగాహన కలిగించాలి

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*



వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసే విధంగా విస్తృత అవగాహన కలిగించాలని, ఈ భాధ్యతను పార్టీ గ్రామశాఖ ప్రతినిధులు స్వీకరించాలని, మండలం నుండి మల్లన్నకు అత్యధిక ఓట్లు పడే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలునాయక్, పార్లమెంట్ కోఆర్డినేటర్ వీరన్నలు కోరారు. గూడూరులో బుధవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్‌కు మండలం నుండి భారీ మెజారిటీ ఇచ్చినట్టుగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ నియంత పాలనలో కాంగ్రెస్ శ్రేణులు అనుభవించిన బాధల నుండి విముక్తి లభించిందని, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీ పథకాల్లో ఐదింటిని విజయవంతంగా అమలు చేసి ముందుకు దూసుకువెళుతున్నదని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతున్నదన్నారు. బిఆర్ఎస్‌పార్టీ పాలనలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై తన గళం వినిపించిన తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపించుకోవాలని కోరారు. ఈనెల 23న మానుకోటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనున్న సభకు తీన్మార్ మల్లన్న విచ్చేస్తున్నందున మండలం నుండి పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, తీన్మార్ మల్లన్న టీం పార్లమెంట్ ఇంచార్జి వేణు, రాసమల్ల యాకయ్య, రమణారెడ్డి, గోపిశెట్టి శ్రీనివాస్, ఎలమందల శ్రీనివాస్, రాములు, రవిసింగ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న మాజీమంత్రి కేటిఆర్

*పోచమ్మ మైదాన్, మే 22, ప్రభాతవార్త*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం నిమిత్తం ఓరుగల్లు నగరానికి విచ్చేసిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నర్సంపేట ప్రధాన రహదారి గుండా వెళ్లుతుండగా వరంగల్ లేబర్ కాలనీ వద్ద అంజయ్య అనే వ్యక్తి ప్రమాదానికి గురై రోడ్డు పక్కన ఉన్నాడు. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న కేటిఆర్ తీవ్రంగా గాయపడిన అతన్ని చూసి వెంటనే తన కాన్వాయ్‌లోని ఓ ఎస్కార్టు వాహనంలో అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు కేటిఆర్ చేసిన పనిపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మానవత్వంతో కూడిన పనులు ప్రజల కోసం అధికారంలో ఉన్నప్పుడు కూడా చేస్తే ఇంకాస్త ప్రజలకు చేరువయ్యే అవకాశం ఉండేదేమోనని అభిప్రాయ పడ్డారు.

# మారుమోగిన శ్రీమన్నారాయణ నామం

## ప్రారంభమైన బ్రహ్మోత్సవాల సందడి

## అలరించిన ధ్వజారోహణ వేడుక

*గూడూరు, మే 22, ప్రభాతవార్త*





గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణాస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందడికి అంకురార్పణ జరిగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలు ఈనెల 19న ప్రారంభం కాగా మూడు రోజుల పాటు నిర్వహించిన అధ్యయనోత్సవాల్లో అర్చకస్వాముల బృందం నాలాయిర దివ్య ప్రబంధంలోని వెయ్యి పాశురాలు పఠించి స్వామి వారిని ఆవాహన చేసారు. కాగా బుధవారం రాత్రి నుండి బ్రహ్మోత్సవ వేడుకలను విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనంతో ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచారి, అర్చకులు వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవ వేడుకల సాంప్రదాయంలో భాగంగా విశ్వక్సేనారాధన తర్వాత స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకకు ఆరంభ సూచకంగా వేద మంత్రాల మధ్య పుట్టబంగారాన్ని ఆలయానికి తరలించారు. అనంతరం అంకురార్పణ, హోమం, అగ్నిప్రతిష్ఠ, బలిహరణ వేడుకలను నిర్వహించిన అర్చకులబృందం ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ప్రసాదాన్ని గరుడముద్ద పేరుతో ధ్వజస్థంభం వద్ద అర్చకులు గాలిలోకి ఎగురవేయగా భక్తులు వాటిని అందుకోవడానికి పోటీ పడ్డారు. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తిని, భక్తుల కోరిన కోరికలను తీర్చేదిగా భావించి ఈ గరుడముద్ద కోసం భక్తులు పోటీ పడుతుంటారు. ఈ వేడుక తర్వాత స్వామి వారి పల్లకి వాహన సేవను నిర్వహించారు. ఇదిలా ఉండగా ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. బ్రహ్మోత్సవాల ప్రారంభ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి కాల్నాని వేణుమాధవరెడ్డి, వాంకుడోతు కొమ్మాలులతో పాటు లక్ష్మీనారాయణ సేవాసమితి సభ్యులు, హనుమాన్ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## నేడు స్వామి వారి కళ్యాణోత్సవం.

లక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా ఈనెల 23న స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు కళ్యాణోత్సవం నిర్వహించడం ఆలయం ఏర్పాటు చేసిన కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఆరోజు ఉదయం నుండి యదావిధిగా అర్చక స్వాములు నిత్యపూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో ఎన్నో శుభ ఫలితాలనిచ్చే పవిత్ర సుదర్శనయాగం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం స్వామి వారి అశ్వవాహన, అమ్మవారి పల్లకి వాహన సేవలు తీసి పట్టణంల ఊరేగించిన అనంతరం ఎదర్కోళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణోత్సవ వేడుక కన్నుల పండుగగా జరగనుంది. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపి ం చాలని గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిరణ్ గౌడ్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవు పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పర్యటన

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య - ఆసుపత్రిలో అన్ని వార్డ్‌లను తిరుగుతూ పరిశీలన**

**- ఎంజీఎంలోని జనరేటర్లు ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్‌లు సక్రమంగా పనిచేసేలా నివేదిక అందించాలి**

*వరంగల్ కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త :*

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం విద్యుత్ అంతరాయం కావడంపై జిల్లా కలెక్టర్ పి. ప్రాశిణ్య బుధవారం ఎంజీఎం ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని జనరేటర్లు, అనుసంధానంలో ఉన్న వార్డ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయంకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం జరిగిన సమయంలో ఎలాంటి వైద్య చికిత్సలను ఆపడం జరగలేదని కలెక్టర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 6.15 గంటలకు ఆసుపత్రిలో విదునయత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడగా ఎన్పీడీసీఎల్ అధికారులను సంప్రదించగా తక్షణమే వారు స్పందించి విద్యుత్ జంపర్లు సరిచేసి అదే రోజు రాత్రి 8.45 గంటలకు విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించడం జరిగిందని, మయాలసిస్ విభాగానికి తప్ప ఎమర్జెన్సీ వార్డులతో సహా అన్ని వార్డ్‌లకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని, సూపరింటెండెంట్ కలెక్టర్‌కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డయాలసిస్ వార్డులో రిపేర్‌లో ఉన్న జనరేటరను మరమ్మత్తులు చేయడం జరిగిందని, విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై, ఎంజీఎంలోని అన్ని జనరేటర్లు ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్‌లు సక్రమంగా పనిచేసే విధంగా వివరాత్మక నివేదిక అందించాలని ఎన్పీడీసీఎల్‌లను కోరడం జరిగిందన్నారు. డయాలసిస్ విభాగానికి సంబంధించిన జనరేటర్ పనిచేయక పోవడంపై సంజాయ్ సమర్పించాల్సిందిగా ఎంజీఎం సూపరిండెంట్‌ను ఆదేశించారు. ఆడిట్ రిపోర్ట్ ప్రకారం భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రమం తప్పకుండా మెంటేనేన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్చార్జ్ సూపరిండెంట్ రామ్ కుమార్ రెడ్డి, ఎంపీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్ రావు డి. ఈ మల్లికార్జున్ ఏ.డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంజీఎం ఆర్ఎంఓలు సంబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఖమ్మం- నల్లగొండ-వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగలు రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని నాని గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల ప్రచార సభలో ముఖ్యఅతిథిగా కేటీఆర్ మాట్లాడారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టడం, వెకిలి పనులు చేయడం కాంగ్రెస్ అభ్యర్థి లక్షణమని ఆరోపించారు. బెదిరింపులు చేయడం, దందాలు చేసినట్లు తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో ఉన్నాయని తెలిపారు 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. కాబట్టి అభ్యర్థుల గుణగణాలే చూసి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే ప్రభుత్వ హామీలపై నిలదీసే పరిస్థితి ఉంటదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానాలు ప్రజలు నమ్మి వారికి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు బాధపడుతున్నారని స్పష్టం చేశారు. రుణా మాఫీలేదు, కౌలు రైతు భరోసా ఏదీ.. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక



రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలైనవని, ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటలు విద్యుత్ నిలిచిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో మోసాల పరంపర సాగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు అని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావలంటే రాకేష్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. తీన్మార్ మల్లన్న లాంటి నాయకులు గెలిస్తే చట్టసభ బూతు మాటలకు వేదిక అవుతుందన్నారు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు.. రెండోసారి కూడా మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలన్నారు. విద్యావంతుడు, సభలో నిలదీసే సత్తావున్న రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు,

# గడువులోగా పనులు పూర్తి చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*ములుగు, మే 22, ప్రభాతవార్త :*



గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గోవింద రావుపేట మండలం చల్వాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని, ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, త్రాగునీరు, లైటింగ్ తదితర మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ లో మహిళ సంఘాల సభ్యులు సిద్ధం చేస్తున్నా ఏక రూప దుస్తులు తయారీని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు.

# లింగాపూర్‌లో ధాన్యం మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్

### ధాన్యం దిగుమతిలో కోతలుండరాదు
### ట్రక్ షీట్స్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
### ములుగు జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి

*ములుగు, మే 22, ప్రభాతవార్త :*

రైతుల నుండి ఎలాంటి తరుగు లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లాలలోని వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామ సమీపంలోని ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్ ధాన్యం మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులోని ధాన్యం దిగుమతులు ఎగుమతులు సంబంధించిన రికార్డ్సు పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియ జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు వచ్చే ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని ఎలాంటి తరుగు విధించకుండా, రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని, రైతులకు ఇబ్బందులు గురి చేసిన నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ధాన్యానికి సంబంధించి ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని



సూచించారు. మిల్లు యాజమాన్యం రైతులకు కట్టింగ్ తో దిగుమతి చేసుకుంటున్నారా, ఇతర ఇబ్బందులకు గురి చేస్తున్నారా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా మిల్లు నుంచి రైతులతో ఫోన్లో సంభాషించి అన్ని వివరములు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, గోవిందరావుపేట తహసీల్దార్ సింగ్, గోవిందరావుపేట తహసీల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీఓ, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో వుండాలి

*ఆత్మకూరు,మే22,ప్రభాతవార్త*



రైతులకు అధికారులు అందుబాటులో వుండాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని పెంచికలపేట పరిధిలోని వ్యవసాయ సొసైటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రంను కలెక్టర్ పరిశిలించారు.అనంతరం సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ కోనుగోలు కేంద్రంకు వచ్చే రైతులు తాగు,నీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు.వరి కోతల్లో జాప్యం రైతులు ఇబ్బందుల ఎదుర్కోంటు న్నారని పంట సాగు సకాలంలో ప్రారంభిచే విధంగా రైతులు అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోల్లు పెంచేవిధం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లను చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై అదనపు రాష్ట్ర ఎన్నికల అధికారులు సర్ఫరాజ్, లోకేష్‌కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 23,419మంది ఉన్నారని, వారిలో పురుషులు 14,915మంది ఉండగా, మహిళ ఓటర్లు 8,503మంది, ఇతరులు ఒకరు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీన ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు గాను జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌ల పరిధిలో 27పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, విద్యుత్, ఫర్నీచర్‌లతోపాటు తాగునీరు, వైద్యశిబిరం, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ ఈనెల



27న ఉదయం 8గంట లనుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఓటర్లకు తెలిపామన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రంలో దివ్యాంగులతో ఒకరిని తోడుగా అనుమతించాలన్నారు. 800మంది ఓటర్లుపైగా ఉన్న పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ బాక్స్‌లను ఇవ్వాలన్నారు. ఈనెల 24వ తేదీన పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ నిర్వహించాలనానరు. అలాగే అదేరోజు పోలింగ్ సామాగ్రిని అందచేస్తామని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు దేవరాయి కొమురయ్య, డీఎస్.వెంకన్న, జిల్లానోడల్ అధికారులు నరేంద్ర, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షణ

### -జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లాలోని బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి, గంగాపురం, చిన్నరాంచర్ల, కేసిరెడ్డిపల్లి పీఏసీలు, నర్మెట మండలంలోని వెల్దండ, పీఏసీఎస్‌లు కొనుగోలు కేంద్రం, రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, వెల్ది, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు చిల్పూరు మండలంలోని నష్కల్ పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎటు వంటి నిర్లక్ష్యం తగదన్నారు. ఓపీఎంఎస్‌లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని సిబ్బందికిసూచించారు. అనంతరం బచ్చన్నపేట మండలంలోని ధాన్యలక్ష్మి రైస్‌మిల్, నర్మెట మండలంలోని శ్రేష్ఠ రైస్‌మిల్, రఘునాథపల్లి మండలంలోని శ్రీనివాస రైస్‌మిల్, కంచనపల్లిలోని జేఎంజే, రాజరాజేశ్వరి, నిడిగొండలోని మహాలక్ష్మి రైస్‌మిల్లులను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎలాంటి అలసత్వం వహించరాదని, ఎఫ్‌సీఐ కి తరలించే సీఎంఆర్ బియ్యం రోజు వారీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఆర్‌డీవో మొగులప్ప, డీఎంసీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

### -అధైర్య పడవద్దు అండగా ఉంటామంటూ భరోసా

*మల్హర్‌రావు, మే 22, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల మరియు పెద్ద తుండ్ల, గాదంపల్లి గ్రామాలలో పర్యటించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం తాడిచర్ల గ్రామంలో ఇటీవల నూతన వస్త్రాలంకరణ జరిగిన పైడాకుల బిక్షపతి కూతుర్ని ఆశీర్వదించారు. అదేవిధంగా గ్రామ ంలో వివిధ కారణాలతో మృతి చెందిన మేనం బుచ్చమ్మ, మేనం శ్రీను కుటుంబాలను పరామర్శించారు. పెద్దతుండ్ల గ్రామంలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు తండ్రిగారైన చింతలపల్లి నర్సి ంగరావు సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామంలోని వివిధ అనారోగ్య కారణాలతో భాధపడుతున్న సబ్బిడి రమణ రెడ్డి, జంగా మధుకర్, గదానవేన సమ్మయ్య, పోలం చిన్నయ్య



తదితరులను వారి యొక్క ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతలపల్లి మలహల్రావు, పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, ఆడవాల పల్లి మాజీ సర్పంచ్ బానోత్ రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మందల రాహుల్, బండా విష్ణువర్ధన్, కిషన్ నాయక్, మేనం శ్రీనివాస్, మేడం సతీష్, తిర్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.